Tel Tel - 20684

మన

ప్రజా అక్షరం

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...

TELUGU DAILY NEWS PAPER

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 237

శనివారం నవంబర్ 07 2026 - పేజీలు - 8

PUBLISHED FROM HYDERABAD RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, VIJAYAVADA, VISHAKAPATNAM, TIRUPATHI



కొడంగల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి

మెగా ప్లాన్..

- సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజుల కొడంగల్ పర్యటన ఖరారు
- సుమారు రూ.9100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- రైతు మేళా, పరిశ్రమలు, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి



హైదరాబాద్: తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. నియోజకవర్గ రూపురేఖలను మార్చే లక్ష్యంతో సుమారు రూ.9,100 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా నవంబర్ 7, 8, 9 తేదీల్లో ఆయన కొడంగల్‌లో కీలక పర్యటన చేపట్టనున్నారు. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారీ ఎత్తున శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముఖ్య మంత్రి పర్యటన షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. ఈ పర్యటనలో భాగంగా రెండు రాత్రులు ఆయన కొడంగల్‌లోనే

మిగతా 2లో...

కుర్చీలో ఆర్టీసీ డీఎం, నేలపై కార్మికులు..

మంత్రి పొన్నం సీరియస్!



హైదరాబాద్ : సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం) వ్యవహారశైలిపై తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. కార్మికులతో సమావేశమైన సమయంలో డీఎం కుర్చీలో కూర్చోగా, కార్మికులు నేలపై కూర్చున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన ఘటనపై ఆయన పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆర్టీసీ ఎండీతో మాట్లాడి, ఘటనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

మిగతా 2లో...

'ఇది కేవలం ఓట్ల చోరీ కాదు

పౌరుల హక్కుల చోరీ'



న్యూ ఢిల్లీ : ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆధార్ కార్డుకు బదులుగా ఓటర్ ఐడీ కార్డుతో ముడిపెట్టాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. దీని వెనుక పౌరుల ఓటు హక్కును, ప్రాథమిక హక్కులను కాలరాసి శాశ్వతంగా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండే లోతైన కుట్ర దాగి ఉందని ఆరోపించారు. బీజేపీకే మెజారిటీ వచ్చేలా ఓటర్ల జాబితాను తయారు చేస్తున్నారని, ఇప్పుడు అదే జాబితా ఆధారంగా ప్రజలకు సంక్షేమ

మిగతా 2లో...

బాలరాజు యాదవ్ అరెస్ట్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అరెస్టుపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రాజకీయ విమర్శలకు పోలీసు కేసులతో బదులివ్వడం దుర్మార్గవ ని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ గొంతుకలను అణచివేయలేరని హెచ్చరించారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ భార్య ఇందుజా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బాలరాజు యాదవ్‌ను అరెస్టు చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్ రావులపై బల్మూర్ వెంకట్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బాలరాజు యాదవ్ ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై అట్రాసిటీ కేసు

మిగతా 2లో...

ఒక్క ఎకరం అమ్మినట్టు నిరూపించినా

ఊడిగం చేస్తా

- ప్రభుత్వానికి మాధవరం కృష్ణారావు సవాల్



హైదరాబాద్: కూకట్‌పల్లి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బహిరంగ సవాల్ విసిరారు. కూకట్‌పల్లిలో తాము ఒక్క ఎకరం భూమి అమ్మినట్లు

మిగతా 2లో...

మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ

పాస్ ధరల్లో భారీ తగ్గింపు

- నెలవారీ కామన్ పాస్ ధర రూ.8,500 నుంచి రూ.4,000కి తగ్గింపు
- రోజువారీ పాస్ ధరను రూ.400 నుంచి రూ.275కి తగ్గించిన సర్కార్
- దీపావళి కానుక ఈ నెల 8 నుంచి అమలులోకి రానున్న కొత్త ధరలు



హైదరాబాద్: హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉద్దేశించిన కామన్ పాస్ ధరలను భారీగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త ధరలు నవంబర్ 8 నుంచి అమలులోకి రానున్నాయి. తాజా నిర్ణయంతో గతంలో రూ. 8,500గా ఉన్న నెలవారీ కామన్ పాస్ ధర ఇప్పుడు రూ. 4,000కి తగ్గింది. ఇందులో రూ. 3,000 మెట్రోకు, రూ. 1,000 టీజీఎస్ఆర్టీసీకి కేటాయించారు. ఈ పాస్‌తో నెలలో 50 రౌండ్ ట్రిప్పులు చేసేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా రూ. 400గా ఉన్న రోజువారీ పాస్ ధరను రూ. 275కి తగ్గించారు. ఇందులో రూ. 200 మెట్రోకు, రూ. 75 ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుంది. ఈ పాస్‌పై రోజుకు నాలుగు సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో...

పుష్కరాల పనుల్లో

ఆలస్యం వద్దు.



అధికారులకు మంత్రి లక్ష్మణ్ ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 6: తెలంగాణలో 2027 గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు ఇబ్బందులకు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ (శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు జరుగనున్నట్లు వెల్లడించారు. పుష్కరాల పనుల్లో జాప్యానికి తావివొద్దని.. నిర్దేశిత గడువులోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే లక్షలాది భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు.లాగే ధర్మపురి, కోటిలింగాల అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష జరిపారు. పనుల నాణ్యతలో రాజీపడొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శాఖల మధ్య సమన్వయంతో

మిగతా 2లో...

బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే..

రైతులతో ముఖాముఖి



- తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు బాపట్ల చేరుకున్న సీఎం
- ఏరియల్ సర్వే ద్వారా మరోసారి నష్టాన్ని అంచనా వేసిన చంద్రబాబు
- జిల్లెలమూడి వద్ద డ్రెయిన్ల నష్టంపై సమీక్ష

బాపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన శుక్రవారం బాపట్ల జిల్లాకు చేరుకున్నారు. అమరావతి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన ఆయన, మార్గమధ్యంలో ఏరియల్ సర్వే ద్వారా తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను మరోసారి పరిశీలించారు. అనంతరం సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ అయ్యారు.ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో బాపట్ల మండలం జిల్లెలమూడి వంతెన వద్దకు బయలుదేరారు. అక్కడ తుపాను ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న డ్రెయిన్లను పరిశీలించి, వాటి పునరుద్ధరణ పనులపై నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

మిగతా 2లో...

తెలంగాణ పోలీసుల ఆరోగ్యం కోసం

'ఫిట్ కాప్'.

- త్వరలో అందుబాటులోకి హెల్త్ యాప్
- ప్రత్యేక కాల్ సెంటర్ ద్వారా వైద్య సాయం, కౌన్సెలింగ్ ఏర్పాటు
- వ్యాధులు ముదరక ముందే గుర్తించి చికిత్స అందించడమే లక్ష్యం



హైదరాబాద్ : తెలంగాణ పోలీస్ శాఖ తమ సిబ్బంది ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరిచేందుకు ఒక కీలకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 90 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది కోసం 'ఫిట్ కాప్' అనే సమగ్ర ఆరోగ్య నిర్వహణ యాప్‌ను తీసుకురానున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ శుక్రవారం ప్రకటించారు. విధి నిర్వహణలో తీవ్రమైన ఒత్తిడి, సమయాభావం కారణంగా సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి పెట్టలేకపోతున్నారని, ఈ యాప్ ఆ లోటును భర్తీ చేస్తుందని ఆయన తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, ఇతర సంస్థల సహకారంతో 'టీజీ ఫిట్‌కాప్' పేరుతో ఈ పోలీస్ హెల్త్ మేనేజ్‌మెంట్ ప్రొఫైల్ సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నారు. రాబోయే 30 నుంచి 45 రోజుల్లో దీన్ని అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు డీజీపీ కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ యాప్ ద్వారా సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్య వివరాలను నమోదు చేయవచ్చు.

మిగతా 2లో...

60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు..

ప్రభుత్వం తీసుకుంది 18 టీఎంసీలే:

- కరవుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్న హరీశ్‌రావు
- పరిస్థితిని 'రేవంత్ వృష్టి'గా అభివర్ణన
- దేవాదుల నుంచి 18 టీఎంసీలే ఎత్తిపోశారని ఆరోపణ
- కల్వకుర్తి మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదు



హైదరాబాద్ : రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే

మిగతా 2లో...

హైదరాబాద్‌లో కల్తీ పాల తయారీ గుట్టురట్టు..

100 లీటర్ల సీజ్



హైదరాబాద్, నవంబర్ 6: భాగ్యనగరంలో కల్తీ పాల తయారీ కలకలం రేపుతోంది. కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు పక్కా సమాచారంతో సదరు కేంద్రంపై ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై ఎస్‌వోటీ మహేశ్వరం జోన్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైడ్రోజన్

మిగతా 2లో...

2లో

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

సంపాదకీయం

అన్నదాతను కాటేసిన వరుస తుపాన్లు!

● పంట నష్టాలతో రైతులకు తీరని వేదన..
ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే!



ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మనిషి చేతుల్లో లేని పని. అయితే ముందస్తు హెచ్చరికలు, అప్రమత్తత, సమర్థవంతమైన సహాయక చర్యల ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను వరుసగా వణికించిన అర్నబ్, మురసు తుపాన్లు ఈ విషయాన్ని మరోసారి నిరూపించాయి. భారీ వర్షాలు, ప్రచండ గాలులు, వరదలతో జనజీవనం అస్తవ్యస్తమైనప్పటికీ ముందస్తు హెచ్చరికల వల్ల ప్రాణనష్టాన్ని కొంతవరకు నియంత్రించగలిగారు. కానీ రైతులకు జరిగిన అపార పంట నష్టాన్ని పూడ్చడం ఇప్పుడు ప్రభుత్వాల ముందున్న అతిపెద్ద సవాలు.అక్టోబర్ 28న ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకిన అర్నబ్ తుపాను తీవ్ర విధ్వంసం సృష్టించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం 3.52 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, మరో 23,383 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. సుమారు 4.63 లక్షల మంది రైతులు నష్టపోయారు. ఈ తుపాను కారణంగా ఏడుగురు మరణించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో ప్రాథమికంగా రూ.4,764 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.అర్నబ్ తుపాను ప్రభావం నుంచి రైతులు కోలుకోకముందే మురసు తుపాను మరోసారి విరుచుకుపడింది. నవంబర్ 3న తీరాన్ని దాటిన ఈ తుపాను కారణంగా 50,473 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 69,828 మంది రైతులు నష్టపోయారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రూ.324.22 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. ఈ తుపాను కారణంగా మరో ఇద్దరు మరణించారు. తెలంగాణలోనూ మురసు ప్రభావంతో ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసి వరి, పత్తి వంటలు దెబ్బతిన్నాయి.ఈ విపత్తుల సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినియోగించిన రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సాంకేతిక పరిజ్ఞానం ప్రత్యేకంగా ప్రస్తావించదగినది. తుపాను తీరాన్ని తాకడానికి ఆరు రోజుల ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశారు. 7.23 కోట్ల మంది మొబైల్ వినియోగదారులకు హెచ్చరికలు పంపించారు. 34,716 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. 2,199 తుపాను ఆశ్రయ కేంద్రాలను సిద్ధం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయం, నిరంతర పర్యవేక్షణ, వాట్సాప్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, తక్షణ పరిష్కారం వంటి చర్యలు విపత్తు నిర్వహణలో సాంకేతికత ప్రాధాన్యతను చాటాయి. ప్రకృతి విపత్తుల సమయంలో సరైన సమాచారం అందించడం ప్రాణాలను కాపాడే ఆయుధంగా మారుతుందని ఈ అనుభవం స్పష్టం చేసింది.తెలంగాణలోని ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్ద చోటుచేసుకున్న ఘటన సహాయక సిబ్బంది సాహసానికి నిదర్శనం. వరద నీటిలో చిక్కుకున్న మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లిన ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖలకు చెందిన పది మంది సిబ్బంది పడవలు బోల్తాపడటంతో గల్లంతయ్యారు. అయితే రాత్రంతా సాగిన గాలింపు చర్యల అనంతరం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వారందరినీ సురక్షితంగా రక్షించారు. విపత్తుల సమయంలో సహాయక సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయం.అయితే తుపాన్ల వల్ల జరిగిన పంట నష్టాన్ని కేవలం గణాంకాలుగా చూడలేం. నెలల తరబడి కష్టపడి, అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట చేతికందే సమయంలో నీటిపాలైతే రైతు పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవాలి. ఒకవైపు పెట్టుబడి నష్టం, మరోవైపు అప్పుల భారం, ఇంకోవైపు కుటుంబ పోషణ బాధ్యతలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఆర్థికంగా కుదేలవుతున్న పరిస్థితుల్లో వారికి అండగా నిలవడం ప్రభుత్వాల బాధ్యత.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు ప్రాధాన్యత పెరుగుతోంది. వరదలు, తుపాన్లు, అకాల వర్షాలు, పంట కోత అనంతర నష్టాలకు కూడా ఈ పథకం ద్వారా బీమా రక్షణ కల్పించే నిబంధనలు ఉన్నాయి. అయితే బీమా ప్రయోజనం పొందాలంటే రైతు బీమా పరిధిలో ఉండటం, సంబంధిత పంట, ప్రాంతం నోటిఫికేషన్‌లో ఉండటం వంటి నిబంధనలు వర్తిస్తాయి. బీమా పరిహారం చెల్లింపుల్లో జాప్యం, పంట నష్టం అంచనాలపై వివాదాలు రైతులకు ఇబ్బందిగా మారుతున్నాయి. కాగితాలకే పరిమితమైన బీమా భరోసా క్షేత్రస్థాయిలో రైతుకు సకాలంలో అందినప్పుడే పథకం అసలు లక్ష్యం నెరవేరుతుంది.రెండు తుపాన్ల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్, భారీ వర్షాలతో పంటలు దెబ్బతిన్న తెలంగాణ రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. కేంద్ర బృందాల పర్యటనలు, పంట నష్టం అంచనాల ప్రక్రియలను వేగవంతం చేసి తగిన ఆర్థిక సాయం విడుదల చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే నిర్వహించి, నష్టపోయిన ప్రతి అర్హ రైతును గుర్తించాలి. బీమా పరిధిలో ఉన్నా, లేకపోయినా నష్టాన్ని బట్టి తగిన పరిహారం అందించాలి. పరిహారం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలి.ప్రకృతి విపత్తులను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోవచ్చు. కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడం, నష్టపోయిన ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వాల చేతుల్లోనే ఉంది. విపత్తుల వేళ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఎంత అవసరమో, విపత్తు అనంతరం రైతుల జీవితాలను నిలబెట్టేందుకు ఆర్థిక భరోసా కల్పించడం కూడా అంతే అవసరం. రైతు దేశానికి వెన్నెముక. ఆ వెన్నెముక విరిగిపోకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. రైతు కన్నీరు తుడిచినప్పుడే ప్రభుత్వాల సహాయక చర్యలకు నిజమైన సార్థకత చేకూరుతుంది.



(మొదటి పేజీ తరువాయి)

కొడంగల్ అభివృద్ధికి సీఎం

బస చేయనున్నారు. మూడు రోజుల పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి.
నవంబర్ 7 (శనివారం):
ఉదయం 11 గంటలకు హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.అనంతరం రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శిస్తారు. ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహిస్తారు.
పారిశ్రామికవేత్తలతో సమావేశమై, పెట్టుబడుల అవకాశాలపై చర్చిస్తారు.
రాత్రికి కొడంగల్‌కు చేరుకుని అక్కడే బస చేస్తారు.
నవంబర్ 8 (ఆదివారం):
హకీంపేటలో స్వయం సహాయక సంఘాల (ఎస+) మహిళలతో సమావేశమవుతారు.
ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.
హకీంపేటలో నూతనంగా నిర్మించిన పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఎనజ) భవనాలను ప్రారంభిస్తారు.బొంరాస్‌పేట, కొడంగల్, దుద్యాల మండలాల్లో పోలీస్ స్టేషన్లు, ఇతర ప్రభుత్వ భవనాలను ప్రారంభిస్తారు.నాచారం వద్ద రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2 పనులకు శంకుస్థాపన చేస్తారు.కోస్గిలో సైన్స్ మ్యూజియం, దౌలతాబాద్‌లో జూనియర్ కళాశాల, బాలంపేటలో పీహెచ్‌సీని ప్రారంభిస్తారు.
రాత్రి కొడంగల్‌లోనే బస చేస్తారు.
నవంబర్ 9 (సోమవారం):
ఈ మూడు రోజుల పర్యటనలో మొత్తం రూ.9,053.48 కోట్ల విలువైన 13 కీలక అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు.పర్యటన ముగింపులో భాగంగా హకీంపేటలో ఏర్పాటు చేసే భారీ రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.ఈ పర్యటన ద్వారా కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది.

కుర్చీలో ఆర్టీసీ డీఎం, నేలపై కార్మికులు..

ఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "సిద్దిపేట డిపోలో జరిగిన ఘటన నా దృష్టికి వచ్చింది. ఈ అంశంపై తక్షణమే ఆర్టీసీ ఎండీతో మాట్లాడి, సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించాను. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి" అని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. "ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకం. సంస్థ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులను గౌరవంగా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉంది. వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఎవరు వ్యవహరించినా సహించే ప్రసక్తే లేదు" అని మంత్రి స్పష్టం చేశారు.కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా, అగౌరవంగా ప్రవర్తించే అధికారులపై భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని పొన్నం ప్రభాకర్ గట్టిగా హెచ్చరించారు. అధికారులు తమ పరిధిలో కార్మికులతో గౌరవప్రదంగా, బాధ్యతాయుతంగా మెలగాలని ఆయన హితవు పలికారు.

'ఇది కేవలం ఓట్ల చోరీ కాదు

పథకాలు ఇవ్వాలా వద్దా అనేది నిర్ణయించబోతున్నారని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు అనేది పౌరుల హక్కు అని, పేదవాడి పెన్షన్‌ను ఓటర్ కార్డుకు బానిసగా మార్చలేరని ఆయన తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఈ హక్కుల చోరీని తాము ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వబోమని తేల్చిచెప్పారు. గల్లీకో సంస్థ ఐదు నిమిషాల్లోనే ఆధార్ కార్డులు తయారు చేసి ఇస్తోందని, అందుకే ఆధార్ బదులు బయోమెట్రిక్, ఓటర్ ఐడీ ఆధారంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కేంద్రమంత్రి లలన్‌సింగ్ మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ పంచుకున్నారు."ఎస్ఐఆర్ ముసుగులో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగిస్తున్నారు. దీన్ని ఆపకపోతే, ఇంకా ఎంతమంది పేర్లను తొలగిస్తారో తెలియదు. బీజేపీని గద్దె దించాలని నిర్ణయించుకున్న వారి పేర్లను ప్రత్యేకంగా ఎంపిక చేసి తొలగిస్తారు. పేరు తొలగిస్తే ఓటు పోయినట్టే, ఓటు పోతే హక్కులు పోయినట్టే. ఫలితంగా ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకునే వ్యవస్థ పోయి, ప్రభుత్వమే తనకు నచ్చిన ప్రజలను ఎన్నుకునే పరిస్థితి వస్తుంది. ఈ రోజు పంచాయతీ రాజ్ పథకాలతో మొదలుపెట్టి, రేపు రేషన్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఇళ్లు, స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్లకు కూడా దీన్ని వర్తింపజేస్తారా? పేదవాడి పెన్షన్ ఓటర్ కార్డుకు బానిస కాకూడదు. ఇదంతా ఎన్నికల్లో గెలవడానికి చేసే రాజకీయాలు కాదు, ఎన్నికలను దొంగిలించడానికి ఏర్పాటు చేసిన శాశ్వత వ్యవస్థ. ఈ కుట్ర చాలా లోతుగా పాతుకుపోయింది. అసలు ఓటర్ల జాబితాలు నిష్పక్షపాత ఎన్నికల సంఘం చేతిలో ఉండాలి, కానీ ఇప్పుడు అవి 'మోదీ ప్రభుత్వ ఉద్యోగి అయిన జ్ఞానేశ్? కుమార్' చేతిలో ఉన్నాయి. ఓట్ల దొంగతనంలో బీజేపీతో కుమ్మక్కైన అతడిని 'సాక్ష్యాలతో సహా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాం."కాలుష్య నివారణకు



సంస్కరణలు అవసరంఇదిలా ఉండగా, దేశంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో కాలుష్యం కోరలు చాస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాలుష్యాన్ని నివారించడానికి, దాదాపు ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన జాతీయ స్వచ్ఛా వాయు కార్యక్రమానికి తక్షణ సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ విశ్లేషణ ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్య సంక్షోభం మరింత తీవ్రంగా ఉందని మాజీ పర్యావరణ మంత్రి అన్నారు.పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజల అవస్థలుమరోవైపు, దేశంలోని సాధారణ ప్రజలు ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల), అప్పుల ఊబిలో కూరుకుపోయారని కాంగ్రెస్ ఆరోపించింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో బీజేపీని ఓడించి, పెరుగుతున్న ధరలపై తమ నిరసనను తెలియజేసే బాధ్యత ఇప్పుడు ఆయా రాష్ట్రాల ఓటర్లపైనే ఉందని పేర్కొంది. మోదీ ప్రభుత్వ హయాంలో సామాన్యుల జీవితాలు ద్రవ్యోల్బణం, అప్పుల్లో చిక్కుకుపోయాయని కాంగ్రెస్? ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఆరోపించారు. కూరగాయలు, పండ్లు, పప్పులు, వంట నూనె, పాలు, పిండి వంటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల భారంతో పేద, మధ్యతరగతి ప్రజల నడుము విరిగిపోతోందని అన్నారు.

మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ

ఆదేశాల మేరకు ఈ ధరలను సవరించినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిత్య ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలు ఎక్కువగా ప్రజా రవాణాను వినియోగించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు.కాగా, మెట్రో, ఆర్టీసీ ప్రయాణాల కోసం ఒకే కార్డును వినియోగించే ఈ కామన్ పాస్‌ను అక్టోబర్ ప్రారంభంలో ప్రవేశపెట్టారు. అయితే, అప్పట్లో నిర్ణయించిన ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయని ప్రయాణికుల నుంచి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

తెలంగాణ పోలీసుల

మధుమేహం, రక్తపోటు, బాడీ మాస్ ఇండెక్స్ (దీవీ×), జీవనశైలి అలవాట్లు, ధూమపానం, మద్యపానం వంటి కీలక సమాచారాన్ని సేకరిస్తారు.సిబ్బంది తమ మొబైల్ ఫోన్ నంబర్‌తో ఈ సిస్టమ్‌లోకి లాగిన్ కావచ్చు. వారు అందించిన సమాచారం ఆధారంగా వారిని తక్కువ, మధ్యస్థ, అధిక రిస్క్ గ్రూపులుగా వర్గీకరిస్తారు. ఈ రిస్క్ అసెస్‌మెంట్ ద్వారా ఎవరికి తక్షణ వైద్య సహాయం అవసరమో గుర్తిస్తారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సల్మాన్ మాట్లాడుతూ, రిస్క్ స్థాయిని బట్టి ప్రత్యేక కాల్ సెంటర్ ద్వారా సిబ్బందిని సంప్రదిస్తామని తెలిపారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు, ఆసుపత్రిలో చికిత్స, ఆరోగ్య సలహాలు, కౌన్సెలింగ్ అందిస్తామని వివరించారు.

60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు..

కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. "ఇది అతివృష్టి కాదు.. అనావృష్టి కాదు.. రేవంత్ వృష్టి" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదుల్లో పుష్కలంగా నీళ్లున్నా.. పంపులు నడిపి పొలాలకు నీటిని అందించలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా ఎండగడతామని హెచ్చరించారు.
దేవాదుల ప్రాజెక్టు ద్వారా 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. ప్రభుత్వం కేవలం 18 టీఎంసీలకే పరిమితమైందని హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నీటిని దిగువకు వదిలేస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు వాటిని ఒడిసిపట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. శ్రీశైలంలో తగినంత నీరు ఉన్నా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వద్ద పూర్తిస్థాయిలో మోటార్లు నడపడం లేదని విమర్శించారు.

హైదరాబాద్‌లో కల్తీ పాల తయారీ గుట్టురట్టు..

కాకుండా ఇలా తయారు చేసిన కల్తీ పాలను హైదరాబాద్‌లోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో బయటపడింది.కల్తీ పాల తయారీ, సరఫరా చేస్తున్న ఆండే శ్రీశైలంను(43) ఎల్బీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు శ్రీశైలం.. పోచారం గ్రామంలో నివాసం ఉంటూ పాల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో100 లీటర్ల కల్తీ పాలతో పాటు1 లీటర్ హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడి ప్యాకెట్లు 35(ఒక్కోటి కిలో) అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కల్తీ పాలను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారి పట్ల కఠిన చర్యలు తప్పని పోలీసులు హెచ్చరించారు.

బాలరాజు యాదవ్ అరెస్ట్..

పెట్టడం రాజకీయ కక్ష సాధింపేనని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది.ఈ అరెస్టుపై కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "రాజకీయ విమర్శలకు సమాధానం రాజకీయంగానే చెప్పాలి తప్ప పోలీసు కేసులతో కాదు. అరెస్టు పేరుతో బాలరాజు యాదవ్‌ను సిటీ అంతా తిప్పుతూ ఆయన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గం. అక్రమ కేసులతో బీఆర్ఎస్ గొంతుకలను అణచివేయలేరు" అని కేటీఆర్ పేర్కొన్నారు.బాలరాజు యాదవ్‌పై పెట్టిన కేసును తక్షణమే ఉపసంహరించుకుని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును కాలరాయలేరని హితవు పలికారు. ఈ అరెస్టును బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కూడా ఖండించారు.

పుష్కరాల పనుల్లో ...

పనులను వేగవంతం చేయాలన్నారు. ఘాట్లు, రహదారులు, పార్కింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులకు మంత్రి సూచించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. గోదావరి పుష్కరాల కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.1,000 కోట్ల కేటాయించినట్లు తెలిపారు. ధర్మపురి అభివృద్ధికి సుమారు రూ.226 కోట్లతో పనుల ప్రణాళిక రూపొందించామని చెప్పారు.

బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే..

అనంతరం ముఖ్యమంత్రి పత్తిపాడు నియోజకవర్గంలోని రేటూరు గ్రామానికి వెళతారు. ఆ గ్రామంలో తుపాను కారణంగా నీట మునిగిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. పంట నష్టపోయిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి భరోసా ఇవ్వనున్నారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, సహాయక చర్యలను వేగవంతం చేయడంపై ఈ పర్యటనలో సీఎం దృష్టి సారించారు.

ఒక్క ఎకరం అమ్మినట్టు నిరూపించినా

నిరూపిస్తే, వారి ఇంట్లో ఊడిగం చేయడానికి సిద్ధమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము పోరాడి సాధించిన మియాపూర్ భూములపై కోర్టు ఆర్డర్ కాపీ రాకముందే ప్రభుత్వం వేలానికి సిద్ధమైందని మాధవరం ఆరోపించారు. హౌసింగ్ బోర్డుకు చెందిన భూములను కూడా ఇష్టానుసారంగా అమ్ముతున్నారని, ఇవన్నీ పేదలకు చెందినవని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శిస్తూ, ఆయనకు హైదరాబాద్ నగరంపై కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు."చెరువుల అభివృద్ధికి రూ.50 కోట్లు ఖర్చు పెడుతూ, మరోవైపు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం ఎంతవరకు సమంజసం?" అని మాధవరం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

తెలంగాణకు నీటి గండం!

తెలంగాణ రాష్ట్రం మరోసారి తీవ్ర నీటి సంక్షోభం దిశగా పయనిస్తోంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆశించిన స్థాయిలో వర్షాలు కురిపించకపోవడం, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిపోవడం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా పడిపోతుండగా, మరోవైపు చెరువులు, కుంటలు, బావులు, బోర్లు అడుగంటుతున్నాయి. ఫలితంగా వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం కనిపిస్తోంది.ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో సాధారణంగా నమోదుకావాల్సిన 740.6 మిల్లీమీటర్ల వర్షపాతానికి బదులుగా 615.5 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. అంటే 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 18 జిల్లాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొన్నాయి.



అనేక ప్రాంతాల్లో వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పంటల సాగు విస్తీర్ణం తగ్గింది. సాగు చేసిన పంటలకు సైతం అవసరమైన నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన జలాశయాలైన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, సింగూరు, నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్‌లలో నీటి నిల్వలు తగ్గిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మొత్తం 585 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రధాన, మధ్యతరహా ప్రాజెక్టుల్లో ప్రస్తుతం 179.63 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు అంచనాలు చెబుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే నీటి లభ్యత గణనీయంగా తగ్గడంతో రాబోయే వేసవిలో తాగునీటి సరఫరా ఎలా ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు పట్టణాలు, గ్రామాల్లో తాగునీటి అవసరాలు తీర్చడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారనుంది.భూగర్భ జలాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. రాష్ట్రంలో సగటు భూగర్భ జలమట్టం 8.28 మీటర్ల లోతుకు పడిపోయింది. గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే 3.86 మీటర్ల మేర తగ్గింది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మహబూబాబాద్ జిల్లాల్లో నీటిమట్టాలు గణనీయంగా

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

గుర్జల్--కృష్ణ రహదారి ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

నేడే రహదారిని ప్రారంభించనున్న మంత్రి



కృష్ణ నవంబర్ 6(ప్రజా అక్షరం న్యూస్) కృష్ణ మండలంలోని గుర్జల్--కృష్ణ గ్రామాల మధ్య నిర్మించిన రహదారిని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, బీసీ నాయకులు, మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొననున్నారు.మంత్రి పర్యటన నేపథ్యంలో రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని కలిసిన మాచిన్‌పల్లి సర్పంచ్.



దౌల్తాబాద్,నవంబర్ 6 (ప్రజా అక్షరం) మండల పరిధిలోని మాచిన్‌పల్లి గ్రామ సర్పంచ్ బొక్కల నాగరాజు సిద్దిపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామస్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రజలకు అందాల్సిన న్యాయపరమైన సేవలు, చట్టాలపై అవగాహన తదితర అంశాలను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా సామాన్య ప్రజలకు న్యాయ సేవలు చేరువ కావాల్సిన ఆవశ్యకతపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి సౌజన్య గ్రామ సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రజలకు న్యాయపరమైన అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందని వివరించారు.

బాధిత కుటుంబాలకు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శ





దౌల్తాబాద్,నవంబర్ 6 (ప్రజా అక్షరం) మండల పరిధిలోని శౌరిపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా అనారోగ్య కారణాలతో మృతి చెందిన నక్క విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిఎారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు.అనంతరం ఇటీవల మృతి చెందిన తుమ్మ బాలరెడ్డి కుటుంబాన్ని కూడా ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు అండగా ఉంటామని, కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, మండల ఉపాధ్యక్షుడు డాకోల్ల ఆంజనేయులు గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్ద రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల మల్లేశం, తిర్మలాపూర్ సర్పంచ్ బండారు లాలూ, నాయకులు రైతన్న, తలారి యేసు తదితరులు పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:సర్పంచ్ పంజా స్వామి



దౌల్తాబాద్,నవంబర్ 6(ప్రజా అక్షరం) రైతులకు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పంజ స్వామి సూచించారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పంజ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంజ స్వామి మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా కొనుగోళ్ల ప్రక్రియ సజావుగాసూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందుల జరిగేలా సంబంధిత సిబ్బంది సహకరించాలని కోరారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాజులపల్లి ప్రేమ్ కుమార్,ఫాక్స్ కార్యదర్శి మల్లేశం, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, కర్ణాకర్ రెడ్డి, దుర్గారెడ్డి, ప్రతాపరెడ్డి, అజయ్, సాయికుమార్, నర్సింలు, నవీన్, రాజ్ కుమార్, గంగులు, గుట్టయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ.



దౌల్తాబాద్ నవంబర్ 6(ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండలంలోని ముత్యంపేట, ఇందుప్రియాల్ గ్రామాల్లో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ ఏ. పరశురామ్ మాట్లాడుతూ, దూడల్లో నట్టల సమస్యలు తలెత్తకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్ణీత సమయంలో నట్టల నివారణ మందులు వేయించడం ద్వారా దూడల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మెరుగైన ఎదుగుదలకు దోహదఎదుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సుదర్శన్ పాణి (వీఎల్ఓ), స్వామి (గోపాలమిత్ర), శిల్ప (ఆఫీస్ స్టాఫ్), ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

గాజులపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రారంభం.



దౌల్తాబాద్ నవంబర్ 6(ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామ ప్రజల రవాణా సౌకర్యార్థం సిద్దిపేట నుంచి దొమ్మాట మీదుగా దౌల్తాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ బస్సు ప్రతి రోజూ గాజులపల్లి గ్రామానికి రెండు ట్రిప్పులు నడపనున్నట్లు తెలిపారు.బస్సు సర్వీసు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలకు రాక పోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పంజా స్వామి ఆర్టీసీ బస్సు కండక్టర్, డ్రైవర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన ఆర్టీసీ అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

డిసెంబర్ 15 నుంచి ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి -- రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనం, సామాజిక భద్రత కల్పించాలి--కోమలతసహాయ కార్య దర్శితెలం గాణ ఆశా వర్కర్స్ (సిఐటియు)మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా





అల్వాల్ నవంబర్ 06 ప్రజా అక్షరం తెలంగాణ రాష్ట్రంలో ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోమలత డిమాండ్ చేశాయి. ఈ మేరకు పారిశ్రామిక వివాదాల చట్టం-1947లోని సెక్షన్-22, సబ్ సెక్షన్(1)ని అనుసరించి కుషాయిగూడ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో మెడికల్ ఆఫీసర్కి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. జిల్లావ్యాప్తంగా సుమారు 1200 మంది ఆశావర్కర్లు గత 20 సంవత్సరాలుగా ప్రజారోగ్య సేవల్లో నిరంతరం పనిచేస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందించడం, ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడడం, తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణ, టీకాల కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ, డెంగ్యూ, మలేరియా, కరోనా వంటి అంటువ్యాధుల నివారణలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆశాల పోరాటాలకు మద్దతుగా నిలిచి, అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తామని మరియు వేతనాలు పెంచుతామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అలాగే 2024 ఫిబ్రవరి 9, జులై 30, డిసెంబర్ 10 తేదీల్లో కోఠి కమిషనర్ ఆఫీస్ వద్ద జరిగిన పోరాటాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు ఆశా వర్కర్లకు రూ.18,000/-ల ఫిక్స్‌డ్ వేతనం ఫైల్ ప్రాసెస్‌లో ఉందని మరియు ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఆ హామీలు అమలు కాలేదు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే 2026 డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు స్పష్టం చేశారు.ఆశా వర్కర్ల ప్రధాన డిమాండ్లు:ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000/- ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి. (పిఎఫ్) (ఈ ఎస్ ఐ) సౌకర్యం మరియు ఉద్యోగ భద్రత కల్పించారూ.50 లక్షల ఇన్సూరెన్స్ మరియు రూ.50,000/-ల మట్టి ఖర్చులను వెంటనే నిర్ణయించాలి.రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు చెల్లించాలి. పారితోషికాల్లో సగం పెన్షన్‌గా నిర్ణయించాలి.ప్రతి ఆదివారం, పండుగలతో పాటు సంవత్సరానికి 20 రోజులు క్యాజువల్ సెలవులు, 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి మరియు ప్రసూతి సెలవులు (మెటర్నిటీ లీవ్స్) నిర్ణయించాలి. ఏ ఎన్ ఎం, జి ఎన్ ఎం, ట్రైనింగ్ చేసిన ఆశా వర్కర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. టార్గెట్, స్పుటమ్ డబ్బాలు మోయడం వంటి పనులను రద్దు చేయాలి. 2వ పిఆర్‌సిలో ఆశా వర్కర్లకు రూ.30,000/-లు కనీస వేతనం నిర్ణయించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన 2 (డి ఎ)ను ఆశాలకు వర్తింపజేయాలి.ఆశా వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మెకు దారితీసే పరిస్థితులను నివారించాలని, ఆశా వర్కర్లందరూ ఐక్యంగా నిలబడి ఈ నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కె.ఉన్ని కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్‌తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్ల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సిఐటియు పిలుపునిచ్చారు.

భారతీయ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం



మల్కాజిగిరి నవంబర్ 06 ప్రజా అక్షరం

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో భారతీయ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రుల నుండి వివరాలతో నింపిన పత్రాలను స్వీకరించారు పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయాలని భారతీయ రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు మేకల రామ్ యాదవ్ కోరారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధి రాములు,బైరు అనీల్ కుమార్,శంకర్,నరహరి,కావాలి శ్రీనివాస్, వాసుదేవరావు ,దత్తు,మల్లేష్,రాజా,అశోక్,హనుమాన్,మౌనిక తదితరులు పాల్గొన్నారు,

ప్రజా అక్షరం న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్.

దౌల్తాబాద్ తండా అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం -- చిన్నారులకు అన్నప్రాసన.





దౌల్తాబాద్ నవంబర్ 6(ప్రజా అక్షరం) మండలంలోని దౌల్తాబాద్ తండా అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశాన్ని నిర్వహించడంతో పాటు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్, ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని తెలిపారు. గర్భిణులు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని, వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా బాలింతలు కూడా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యలక్ష్మి పథకం, పౌష్టికాహారం వంటి సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారులకు నిర్ణీత సమయంలో పోషకాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలపై తల్లులకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు.అనంతరం చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు మొదటిసారిగా అన్నం తినిపించి వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తును ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, వార్డు సభ్యులు లక్ష్మి, చందర్, అంగన్వాడీ టీచర్ సరోజ, చక్రసింగ్, తండా సభ్యులు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

4 వ వార్డు సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత:



చిట్యాల,నవంబర్ 6 (ప్రజా అక్షరం ప్రతినిధి): చిట్యాల మున్సిపల్ 4 వ వార్డ్ లో సమస్యలు పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ వార్డు ప్రజలు, మైనారిటీ ఈద్గా చైర్మన్ ఎస్.కె నిస్సార్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ గురులింగంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల నాలుగో వార్డ్ లోని శాంతినగర్, రావులగూడెం, రైల్వే స్టేషన్ ఏరియాలలో మిషన్ కాకతీయ పనులలో భాగంగా తీసిన గుంతలను నామమాత్రంగా పూడ్చారని దీనివలన గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళలో గుంతలు కనబడక కిందపడి గాయాల బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే చర్చి రోడ్డులో గల మురికి కాలువపై ఎలాంటి బండలు కానీ స్లాబ్ కానీ లేకపోవడం వల్ల దోమలతో మరియు పందులతో, మురికి కాలువ దుర్గంధం వాసనతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురి అవుతున్నామని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని తమ వార్డు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జి. సత్తిరెడ్డి, కే.సందీప్, భాస్కర్ రెడ్డి, ఎల్. బాలకృష్ణ,ఖలీల్, రామ్ చరణ్,అశోక్, శివ,కే.వంశీ,రాజు, తదితరులు పాల్గొన్నారు..ఏఐ) ప్రత్యేక నిబంధనలు రూపొందించింది. ఇవి పోషక అవసరాలను తీర్చడానికి, శరీర ఆరోగ్యానికి తోడ్పడడానికి ఉద్దేశించినవే తప్ప వ్యాధులను నయం చేయడానికి లేదా నివారించడానికి ఉద్దేశించినవి కావు. అందువల్ల ఆస్తమా, పీసీఓఎస్ వంటి వ్యాధులను తగ్గిస్తాయని లేదా పూర్తిగా నయం చేస్తాయని అనుమతి లేకుండా ప్రచారం చేయరాదు. అలాగే 2018లో రూపొందించిన ప్రకటనలు, ఆరోగ్య ప్రయోజనాల నిబంధనల ప్రకారం ఉత్పత్తులపై చేసే ఆరోగ్య సంబంధిత వాదనలకు తగిన శాస్త్రీయ ఆధారాలు ఉండాలి. అవసరమైన సందర్భాల్లో మనుషులపై నిర్వహించిన నాణ్యమైన పరిశోధనల ఆధారాలనూ సమర్పించాలి.

చిట్యాల మున్సిపల్ కార్మికుడు ఆకాల మరణం

సిఐటియు నాయకుల సంతాపం..



చిట్యాల,నవంబర్ 6 (ప్రజా అక్షరం ప్రతినిధి): చిట్యాల మున్సిపల్ కార్మికుడు గా పనిచేస్తున్న మీసాల కిషన్ (52) ఆకాల మరణం పట్ల సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం తమ పని ముగించుకుని ఇంటికి వెళ్ళిన కిషన్ ఆకస్మాత్తుగా కింద పడిపోగా హుటాహుటిన నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తీసుకుపోయినా మృతి చెందడం బాధాకరం అని అన్నారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ నెల పదిహేను రోజుల వ్యవధిలోనే ముగ్గురు మున్సిపల్ కార్మికులలు వివిధ కారణాలతో చనిపోవడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.కిషన్ కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు అని తెలిపారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పాల లక్ష్మయ్య,జన్నపాల జ్యోతి, బాకీ అండాలు, జిట్ట లింగస్వామి, మేడి శోభ,జిట్ట నరేష్, రుద్రవరం నర్సింహా, మల్లేష్, అండాలు,పద్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పైలాన్ కూల్చివేతపై మేయర్ వ్యాఖ్యలకు మాజీ కార్పొరేటర్ కౌంటర్



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 6 :- పైలాన్ కూల్చివేత అంశంపై రామగుండం మేయర్ మహంకాళి స్వామి వాస్తవాలను వక్రీకరిస్తున్నారని మాజీ కార్పొరేటర్ నారాయణ దాసు మారుతి విమర్శించారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 డిసెంబర్‌లో నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచి, రూ. 26 లక్షల వ్యయంతో పైలాన్ నిర్మించారని మారుతి తెలిపారు.కౌన్సిల్ ఆమోదం లేకుండా నిర్మించారన్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.కూల్చివేతకు కౌన్సిల్ తీర్మానం చేసిందని మేయర్ చెబుతున్న నేపథ్యంలో ఏ ఎజెండా నంబర్ కింద చేర్చారు? ఎంత మంది అనుకూలంగా,ఎంతమంది వ్యతిరేకంగా ఓటేశారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ అంశంపై బహిరంగ విచారణకు తాను సిద్ధమని సవాల్ విసిరారు.పైలాన్ కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయన్న మేయర్ వ్యాఖ్యలు సరికావన్నారు. గంగానగర్ నుంచి మేడిపల్లి సెంటర్ వరకు పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,ప్రమాదం జరిగిన ప్రతిచోటా రహదారులనుపలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,(తొలగిస్తారా అని ప్రశ్నించారు.మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని మారుతి అన్నారు.చందర్ ఎక్కడా అక్రమంగా సంపాదించలేదని, అనుమతులు లేని చిట్టీల వ్యాపారం,హైదరాబాద్‌లో విల్లాలు,దుబాయ్‌లో వ్యాపారాలు లేవని స్పష్టం చేశారు.రాజకీయ కక్షలతో వివాదాలు సృష్టిస్తే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని హెచ్చరించారు.ఇదే సమావేశంలో యువ నాయకుడు కిరణ్ మాట్లాడుతూ మార్కండేయ కాలనీ దుర్గానగర్ బోర్డు సమీపంలో బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పవన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. రెండు రోజులైనా నిందితులను అరెస్ట్ చేయకపోవడంపై పోలీసుల తీరును ప్రశ్నించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయకుంటే మాజీ ఎమ్మెల్యే చందర్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆరేగూడం లో వీధి కుక్కల దాడి;15 మేకపిల్లలు మృతవాత:



చిట్యాల,నవంబర్ 6 (ప్రజా అక్షరం ప్రతినిధి): చిట్యాల మండలం ఆరేగూడెం గ్రామానికి చెందిన అర్రూరి సత్తయ్య తన కుటుంబం కోసం మేకలను పెంచుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం రాత్రి మేకలను దొడ్డిలో ఉంచి ఇంటికి వెళ్లాడు.శుక్రవారం ఉదయం దొడ్డి వద్దకు వచ్చిన సత్తయ్య 15 మేకపిల్లలు చనిపోయి కనిపించడంతో బోరున విలపించాడు. గురువారం అర్ధరాత్రి దొడ్డిలోకి చొరబడిన వీధి కుక్కలు మేక పిల్లలపై దాడి చేసి చంపేసాయి అని అన్నారు. ఈ ఘటనలో తనకు సుమారు రూ.1 లక్ష రూపాయలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.మేకల పెంపకమే తన జీవనాధారమని, అప్పులు చేసి మేకపిల్లలను కొనుగోలు చేశానని, ఇప్పుడు అంతా కోల్పోయానని సత్తయ్య కన్నీటిపర్యంతమయ్యాడు.
బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని, గ్రామంలో వీధి కుక్కల బెదదను నివారించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ట్రాన్స్‌జెండర్ల హక్కులు, రక్షణపై అవగాహన కార్యక్రమం

- ట్రాన్స్‌జెండర్ల హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించిన పోలీసులు



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 6 :- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం,హక్కుల పరిరక్షణ, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో పెద్దపల్లి జిల్లా పరిధిలోని ట్రాన్స్‌జెండర్లకు ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం--2019 ప్రకారం ట్రాన్స్‌జెండర్లపై ఎలాంటి వివక్ష, వేధింపులకు తావులేదని తెలిపారు.విద్య,ఉపాధి, నివాసం తదితర అంశాల్లో వారికి చట్టపరమైన రక్షణ కల్పిం చబడుతుందని వివరించారు.ఎవరైనా అవమాని ంచినా ,వేధించినా లేదా తమ హక్కుల కు భంగం కలిగించినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ట్రాన్స్‌జె ండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీసు శాఖ దృష్టికి తీసుకువస్తే,వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలోని ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా వారి భద్రత,సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే ట్రాన్స్‌జెండర్ల హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహనను సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు పేర్కొ న్నారు.ట్రాన్స్‌జెండర్ల పట్ల ఎలాంటి వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ గౌరవం,సమానత్వ భావనతో వ్యవహరించాలని ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవళి,షీ టీమ్ ఎస్ఐ లావణ్య,పోలీస్ సిబ్బంది, పెద్దపల్లి భరోసా కేంద్రం ఇన్‌చార్జ్ ఆశ్రిత తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి మాట నిలబెట్టుకున్నాం

మేయర్ మహంకాళి స్వామి



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 6 :- ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నిరుపేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 2 వ డివిజన్ జంఘాల పల్లి దబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో శుక్రవారం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో శుక్రవారం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారుప్రభుత్వాని కి స్థలం అవసరం ఉన్న దృష్ట్యా పవర్ హౌజ్ కాలనీలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్ హామీ ఇవ్వడం జరిగిందని,హామీ ఇచ్చిన ప్రకారం ఎంఎల్ఏ ఆదేశాల మేరకు 62 మంది లబ్ధిదారులకు స్థలం కేటాయించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్స్ కూడా అందజేయడం జరిగిందని తెలిపారు .ప్రజల సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంగళ బాపు, కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు,ముస్తఫా,సత్య ప్రసాద్ నాయకులు కాల్వ లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో మరో ఇద్దరికి చూపునిచ్చిన రాములు



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 6 :- జీఎం కాలనీకి చెందిన మిడిదొడ్డి రాములు మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులు సదాశివ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన నేత్రాలను దానం చేసి గొప్ప మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మీడిదొడ్డి కుటుంబ సభ్యులైన వరలక్ష్మి, ఈశ్వర్,శోభ,మాధవి,లతలు తీసుకున్న ఈ గొప్ప నిర్ణయాన్ని సందర్భంగా మీడిదొడ్డి కుటుంబకాలనీవాసులు అభినందిం చారు.తమ కుటుంబ సభ్యుడి కుటుంబ సభ్యులు సదాశివ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన నేత్రాలను దానం చేసి గొప్ప మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మీడిదొడ్డి కుటుంబ సభ్యులైన వరలక్ష్మి, ఈశ్వర్,శోభ,మాధవి,లతలు తీసుకున్న ఈ గొప్ప నిర్ణయాన్ని కాలనీవాసులుమరణంలోనూ ఇతరులకు చూపును ప్రసాదించాలనే స్ఫూర్తిదాయకమైన నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పలువురు కొనియాడారు.

ప్రజా అక్షర న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

రామగుండం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ సీపీ

పోలీస్ స్టేషన్ల నిర్వహణలో క్రమశిక్షణ,నేర నియంత్రణలో నిరంతర నిఘా తప్పనిసరి పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 6 :- పోలీస్ స్టేషన్లను పరిశుభ్రంగా, క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు నేర నియంత్రణపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, ఐపీఎస్.,అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామగుండం పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్ఐ హరి శేఖర్‌తో మాట్లాడి ఆన్‌లైన్‌లో కేసుల నమోదు, ఈ-సాక్ష్య, ఈ-సమన్ల అమలు, అండర్ ఇన్వెస్టిగేషన్ (యు ఐ) కేసులు,పెండింగ్‌లో ఉన్న పాత కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు వారిని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు .పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన అన్ని రికార్డులు,రిజిస్టర్లను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ,కేసులకు సంబంధించిన వాహనాలను క్రమబద్ధంగా భద్రపరచాలని తెలిపారు.రౌడీషీట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ,సంబంధిత వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు.ఎస్‌హెచ్‌ఓలు బ్లూకోల్ట్స్,పెట్రోకార్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు .ఎన్‌డీపీఎస్,ప్రాపర్టీ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు రైల్వే పోలీస్ పరిధిలోని జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ అధికారులతో సమన్వయం కొనసాగించాలని తెలిపారు.రైల్వే స్టేషన్ పరిసరాల్లోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు అందే ఫిర్యాదులపై చట్టప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని,ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన కేసుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా కేసులు నమోదు చేసి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.స్టేషన్ రైటర్లతో సహా ప్రతి పోలీస్ సిబ్బంది తమ విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.పీఎం రాహత్ పథకంపై ముందుగా పోలీస్ సిబ్బందికి,అనంతరం ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి,సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని సీపీ సూచించారు.విధుల్లో నిర్లక్ష్యం,రికార్డుల నిర్వహణలో అలసత్వాన్ని ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న చల్లూరు కు చెందిన గుంటి నవీన్..

కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేసిన ఎస్ఐ తక్కియోద్దీన్..



రాజాపేట, నవంబర్ 6(ప్రజా అక్షరం) అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న చల్లూరు గ్రామానికి చెందిన గుంటి నవీన్ పై శుక్రవారం కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను ఫీజు చేసినట్లు ఎస్సై తక్కియోద్దీన్ తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణా తరలింపు పై రాజాపేట పోలీస్ వారు తనిఖీ లు నిర్వహించగా , నిబంధనలు ఉల్లఘించి చల్లూర్ గ్రామానికి చెందిన గుంటి నవీన్ అనే వ్యక్తి అతని ట్రాక్టర్ తో నిబంధనలు కి వ్యతిరేకంగా ఇసుక రవాణా చేస్తుండగా రాజపేట ఎస్ ఐ, తఖియుద్దిన్ పట్టుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేసారు.ఇసుక రవాణ చేసేవారు కేవలం ప్రతి బుధవారం రోజున అన్నీ డాక్యుమెంట్స్ సమర్పించి మండల తహశీల్దార్ నుండి అనుమతి పత్రం తో సూచించిన ట్రాక్టర్, డ్రైవరు తో సూచించిన వాగు నుండి ఇసుక తీసుకోవాలని సూచించారు. నిబందనలకి విరుద్దంగా ఇసుక రవాణ చేసిన వారి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు.

ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలి.

జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్.



రాజాపేట ప్రజా అక్షరం): జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్ ఇటీవల మృతి చెందడంతో జై గౌడ్ ఉద్యమం జాతీయ, రాష్ట్ర నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,మృతుడి భార్య, పిల్లలను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.
ఈ సందర్భంగా జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఉద్యమకారుల పట్ల ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో జీవితాలను కోల్పోయిన కుటుంబాలను, ఆర్థికంగా నష్టపోయిన వారిని తక్షణమే గుర్తించి వారికి భద్రతతో పాటు ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యమకారులు తెలంగాణ ప్రజల ఆస్తి అని భావించి ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరిన్ని ఆత్మహత్యలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమకారులు కష్టాలు ఎదురైనప్పుడు ఆత్మహత్యల ఆలోచనలకు దూరంగా ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం కూడా ఉద్యమకారులకు అండగా ఉంటుందని భరోసా కల్పించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుండ్రాతి నారాయణ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు గనగాని మల్లేశం గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న సేవా సమితి జిల్లా కన్వీనర్ బొమ్మకంటి జంపయ్య గౌడ్, బొమ్మగాని శంకర్ గౌడ్,తాళ్లపల్లి శివరాం గౌడ్,బీసు అజయ్ గౌడ్, సిద్దిపేట జిల్లా జై గౌడ్ అధ్యక్షుడు గంధపు హరి గౌడ్, నడిపోళ్ల అజయ్ కుమార్ గౌడ్,పరశురామ్ గౌడ్,మహేందర్ గౌడ్, మహేష్ గౌడ్,నెమలి సుభాష్ గౌడ్, ముమ్మీ పరశురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఫుట్‌బాల్ విజేత ఆర్జీ-1 2 జట్టుకు ఘన సత్కారం

ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 6 :- గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో డబ్ల్యూ పి ఎస్ ఢజి ఎ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో సింగరేణి పరిధిలోని 11 ఏరియాల జట్లు ఈ పోటీల్లో హోరాహోరీగా తలపడగా ఫైనల్ మ్యాచ్‌లో ఆర్జీ-1 ఢ ఆర్జీ-2 సామాల సత్యనారాయణ జట్టు కెప్టెన్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఆధ్వర్యంలో మందమర్రి ఢ బెల్లంపల్లి జట్టుపై విజయం సాధించి విజేతలుగా నిలిచారు.ఈ విజయంతో ఆర్జీ-1 ఢ ఆర్జీ-2 జట్టు కోల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపికైంది.ఈ సందర్భంగా విజేతలైన ఆర్జీ-1 ఢ ఆర్జీ-2 జట్టుకు ఆర్జీ-1 లేడీస్ క్లబ్ అండ్ ఆర్.సి.వో.ఎ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్.సి.వో.ఎ క్లబ్ లో గురువారం సాయంత్రం ప్రత్యేక అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ మరియు ఆర్ సి వో ఎ క్లబ్ కార్యదర్శి కేడియన్ వర ప్రసాద్ ఆధ్వర్యంలో విజేతలైన క్రీడాకారులందరికీ చిరు సత్కారం ద్వారా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ మాట్లాడుతూ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచిన ఆర్జీ-1 ఢ ఆర్జీ-2 జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించి త్వరలో జరుగనున్న కోల్ ఇండియా స్థాయి పోటీల్లో కూడా ఇదే స్ఫూర్తితో ఆడి సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ జీఎం వెంకటరమణ,డబ్ల్యూ పి ఎస్ ఢ జి ఎ గౌరవ కార్యదర్శి హనుమంతరావు,స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి,లేడీస్ క్లబ్ కార్యదర్శి శిరీష,సేవా కార్యదర్శి బీనాసింగ్ సేవా జాయింట్ సెక్రటరీ రజిత,లేడీస్ క్లబ్ సభ్యులు మణి,భాస్కరి, విజయ,చిలుక లక్ష్మి, కల్యాణి,సుధా తదితరులు పాల్గొన్నారు.



నూతన నిర్మాణానికి శ్రీకారం

ఎల్లమ్మ దేవతకు జలాభిషేకాలు..



రాజాపేట నవంబర్ 6 (ప్రజా అక్షరం): రాజపేట మండలం బేగంపేట గ్రామంలో ఎల్లమ్మ నూతన దేవాలయ నిర్మాణం కోసం శుక్రవారం పనులకు శ్రీకారం చుట్టారు. గౌడ సంఘం వారు బాధ్యత తీసుకోగా గ్రామంలోని అన్ని కులాల వారు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని అన్ని కులాల మహిళలు తమ ఇండ్లలో కుండలో నీటిని వేప కొమ్మల తో తీసుకొచ్చి ప్రదర్శనగా డప్పు చప్పులతో ఎల్లమ్మ ఆలయానికి పాటలు పాడుకుంటూ చేరుకున్నారు. ప్రత్యేక పూజలు చేస్తూ ఎల్లమ్మ దేవతకు జలాభిషేకం నిర్వహించారు. పాత దేవాలయం స్థానంలో కొత్త ఆలయ నిర్మాణానికి పనులను ఈ సందర్భంగా ప్రారంభించారు. గ్రామాన్ని చల్లగా చూడాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా మహిళలు వేడుకున్నారు.

పారుపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రాజాపేట నవంబర్ 6(ప్రజా అక్షరం): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజపేట మండలం పారుపల్లి గ్రామంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రంను రేణిగుంట పిఏసిఎస్ చైర్మన్ నమిల మహేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోకొనుగోలు కేంద్రంనుకొనుగోలు కేంద్రంను గ్రామ సర్పంచ్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి జానకి రాములు, పాలకవర్గ సభ్యులు మదర్ డైరీ డైరెక్టర్, రైతులు హమాలీలు వివిధ అఖిలపక్షాల సంఘాల నాయకులు మాజీ సర్పంచులు మాజీ పాల సంఘం చైర్మన్లు ఐకేపీ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత కేటాయింపులపై అసంతృప్తి!

కాంగ్రెస్‌లో మొదటి నుంచి పనిచేసిన సీనియర్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని పలువురి విజ్ఞప్తిపార్టీ కోసం కష్టపడిన వారిని కాదని.. నిన్న మొన్న చేరిన వారికి పెద్దపీట వేస్తున్నారంటూ ఆవేదన

రాజాపేట: నవంబర్ 06 (ప్రజా అక్షరం): మండలంలోని కుర్రారంలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత విడత కేటాయింపుల వ్యవహారం కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారుతోంది. మొదటి విడతలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవతో ఇందిరమ్మ కమిటీల సహకారంతో రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇళ్లను కేటాయించడంపై పేదల్లో హర్షం వ్యక్తమైంది. పేదోడి సొంతింటి కలను సాకారం చేయడంలో ఎమ్మెల్యే కృషి అభినందనీయమని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. అయితే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల అభినందనీయమని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. అభినందనీయమని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. కేటాయింపుల విషయంలో కొంతమంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోస్తూ, కష్టకాలంలోనూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులను పక్కనపెట్టి, ఇటీవల పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతూ, స్వలాభం కోసం ఎమ్మెల్యేకు తప్పుడు సమాచారం అందించే వ్యక్తుల మాటలు నమ్మవద్దని కొందరు సీనియర్ నాయకులు కోరుతున్నారు.గ్రామాల్లో ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికై, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పాలకవర్గాలను పక్కనపెట్టి, కనీసం సర్పంచిగా లేదా వార్డు సభ్యుడిగా కూడా గెలవని వ్యక్తుల ద్వారా ఇళ్ల కేటాయింపులకు సంబంధించిన ప్రతిపాదనలు, ప్రొసీడింగ్స్ ఇప్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పరిణామాలు సామాన్య ప్రజల్లో ప్రభుత్వంపై, పార్టీ నాయకత్వంపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మొదటి విడతలో చూపిన పారదర్శకత, పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధిని రెండో విడతలోనూ కొనసాగించాలని కోరుతున్నారు. ప్రతి గ్రామంలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు గ్రామ పాలకవర్గాలు, ఇందిరమ్మ కమిటీలకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పార్టీ కోసం మొదటి నుంచి పనిచేస్తున్న సీనియర్ నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ, ఎలాంటి రాజకీయ వివక్షకు తావు లేకుండా నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతున్నారు. రెండో విడతలోనైనా అర్హులైన పేదలకు న్యాయం జరిగి, పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుందా? అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.గుచ్చాలు పూలదండలతో అశోక్ గౌడ్ ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఫోన్లో ద్వారా అశోక్ గౌడ్ కు అనేకమంది జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జర్నలిస్టులు అశోక్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మరిన్ని ఉన్నత పదవులు ఆశించాలని కోరుకున్నారు.

రాజాపేట లో అంబరాన్ని అంటిన సంబరాలు..

బిజెపి జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు.....మొక్కలు నాటిన ఊట్కూరు అశోక్ గౌడ్...





రాజాపేట నవంబర్ 6(ప్రజా అక్షరం): బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు సొంత గ్రామమైన మండల కేంద్రమైన రాజాపేట లో శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మొదటగా మొక్కలను నాటిన అశోక్ గౌడ్ కు పలువురు సత్కారం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రదర్శనగా వెళ్లి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు భారీ కేక్ ను ఊటుకూరు అశోక్ గౌడ్ చేత కట్ చేయించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుతూ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటేలా సంబరాలు చేశారు. బిజెపి జిందాబాద్ ఊట్కూరు అశోక్ గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పలువురు శాలువలు పుష్పగుచ్చాలు పూలదండలతో అశోక్ గౌడ్ ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఫోన్లో ద్వారా పలువురు శాలువలు పుష్పగుచ్చాలుఅశోక్ గౌడ్ కు అనేకమంది జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జర్నలిస్టులు అశోక్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మరిన్ని ఉన్నత పదవులు ఆశించాలని కోరుకున్నారు.

ప్రజా అక్షర న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

ప్రయాణికులకు దీపావళి కానుక – మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్ ధర భారీగా తగ్గింపు



హైదరాబాద్:తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకను ప్రకటించింది. మెట్రో-ఆర్టీసీ కామన్? పాస్ ధరలను భారీగా తగ్గించింది. రూ.8500 ఉన్న నెలవారీ పాస్ ధరను రూ.4 వేలకు తగ్గించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్?లో పోస్ట్ చేశారు. ప్రజలపై రవాణా ఖర్చుల భారం తగ్గించి, సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.సామాన్య ప్రజలకు ఎంతో ఊరటఈ ఉమ్మడి పాస్? ధరల తగ్గింపుతో వినియోగదారులకు రూ.4,500 ఆదా అవుతుంది. రోజువారీ వినియోగదారులకు రూ.125 ఆదా అవుతుంది. నవంబర్ 8 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఇందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. ప్రజల సంక్షేమం, ప్రయాణికుల ఆర్థిక ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు ఎంతో ఊరటనిస్తుందని విశ్వసిస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు."ప్రస్తుతం రోజువారీగా ఉన్న కామన్ పాస్? ధరను రూ.400 నుంచి రూ.275కు తగ్గించాం. ఇందులో రూ.200 మెట్రో ప్రయాణానికి, రూ.75 ఆర్టీసీ సంస్థకు కేటాయించాం. ఈ పాస్ ద్వారా రోజుకు 4 సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుంది. ప్రస్తుతం రూ.8,500గా ఉన్న నెలవారీ మెట్రో-ఆర్టీసీ ప్రయాణ పాస్ ధరను రూ.4,000కు తగ్గించాం. ఇందులో రూ.3,000 మెట్రోకు, రూ.1,000 ఆర్టీసీ ప్రయాణానికి కేటాయించాం. ఈ పాస్ ద్వారా నెలలో గరిష్ఠంగా 50 ట్రిప్పులకు అనుమతి ఉంటుంది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి ఎలాంటి పరిమితులు ఉండవు" – పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ మంత్రిఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో మెట్రో రైళ్లతో పాటు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లోనూ ప్రయాణం కోసం ఈ కామన్? పాస్‌ను గత నెలలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ముందుగా నిర్ణయించిన ధరలు అధికంగా ఉండటంతో ప్రయాణికుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా నెలవారీ పాస్ ధర రూ.8,500గా నిర్ణయించడంతో అనుకున్నంతగా స్పందన రాకపోగా, సోషల్? మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి.ఈ నేపథ్యంలో ధరలు తగ్గించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి మెట్రో రైలు సలహాదారు ఎన్వీఎస్ రెడ్డితో చర్చలు జరిపారు. ఆ ధరను రూ.4,000కు పరిమితం చేయాలని ప్రతిపాదించారు. ఇందులో ఆర్టీసీకి రూ.1,000, మిగిలిన రూ.3,000 మెట్రోకు కేటాయించేలా ఒప్పందానికి వచ్చారు.

'కూకట్‌పల్లిలో ఒక్క ఎకరం అమ్మలేదు'.. ప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధవరం సవాల్



హైదరాబాద్, నవంబర్ 6: కూకట్‌పల్లి భూములకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు సవాల్ విసిరారు. ఏబీఎన్ ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలో తాము ఒక్క ఎకరం కూడా అమ్మలేదని.. నిరూపిస్తే వాళ్ల ఇంట్లో ఊడిగం చేస్తానంటూ ఏబీఎన్ వేదికగా ప్రభుత్వానికి ఛాలెంజ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హైదరాబాద్ నగరంపై కనీస అవగాహన లేదని విమర్శించారు.మియాపూర్ భూముల కోసం తాము పోరాడితే.. ఆర్డర్ కాపీ రాకముందే భూముల వేలానికి సిద్ధమయ్యారంటూ ప్రభుత్వంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ బోర్డ్ భూములను ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రూ.50 కోట్లు చెరువుల మీద పెట్టి.. వేల కోట్ల విలువగల భూములు అమ్ముతారా అంటూ ఫైర్ అయ్యారు. పేదలకు సంబంధించిన భూములు అమ్ముతున్నారని.. ఈ విషయంలో ఎట్టిపరిస్థితిలో ఊరుకునేది లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యాఖ్యానించారు.

ఓపీఎస్, సీపీఎస్ కోరుతూ.. ఓయూలో 1500 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ర్యాలీ



హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ సిబ్బంది ఉద్యమిస్తోంది. సుమారు 1500 మంది బోధనేతర సిబ్బంది.. నవంబర్ 4వ తేదీన వర్సిటీలో భారీ ర్యాలీ తీయనున్నారు. వర్సిటీలో శ్రమదోపిడీ జరుగుతోందని నాన్ టీచింగ్ స్టాఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ తన ప్రకటనలో ఆరోపించింది. 2001 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌ను బోధనేతర ఉద్యోగులు వ్యక్తం చేశారు. 2004 తర్వాత నియమితులైన వారికి సీపీఎస్ పెన్షన్ విధానం ఇవ్వాలని కోరుతున్నారు. ఎన్జీవోస్, టెక్నికల్, ఎంప్లాయిస్ అసోసియేషన్లకు సంబంధించిన అన్ని ఇంటర్నల్ నోటిఫికేషన్లు ప్రమోషన్లను భర్తీ చేయాలన్నారు. ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్, సీపీఎస్ విధానాలను అమలు చేయాలని నాన్ టీచింగ్ ఉద్యోగులు కోరుతున్నారు. వర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు వరకు ఉద్యోగులు ర్యాలీ తీయనున్నారు.

తెలంగాణ సీఐడీ చేతికి సరికొత్త అస్త్రం – ఎంతమందిలో ఉన్నాక్షణాల్లో నేరస్థుల గుర్తింపు!

హైదరాబాద్:అత్యాధునిక టెక్నాలజీ వినియోగంలో ముందుంటున్న తెలంగాణ పోలీసుల చేతిలో మరో అధునాతన నేర పరిశోధన అస్త్రం వచ్చి చేరింది. ఫేస్ రికగ్నిషన్‌లో కీలకమైన అంబిస్ మొబైల్ ఫేస్ సెర్చ్ టూల్‌ను తాజాగా సమకూర్చుకున్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే దర్యాప్తు అధికారులు ఈ సెర్చ్‌టూల్‌ను వినియోగించే సదుపాయం గురువారం నుంచి అందుబాటులోకి వచ్చింది.
నేర ఛేదనలో కీలకం కానున్న సరికొత్త టూల్‌పాత నేరస్థులు, అనుమానితుల గుర్తింపులో ఈ అంబిస్ మొబైల్ ఫేస్ సెర్చ్ టూల్ కీలకం కానుంది. ఉదాహరణకు జన సమర్థం ఎక్కువగా ఉండే ప్రాంతంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండటం అక్కడే ఉన్న ఓ పోలీస్ అధికారి కంటపడింది. అతడు కరడుగట్టిన పాత నేరస్థుడనే అనుమానంతో వెంటనే అతడి ఫొటో తీసి దాన్ని తన స్మార్ట్?ఫోన్?లో ఉన్న ఓ యాప్‌లో అప్‌లోడ్ చేశారు.15 సెకన్లలోనే అతడి క్రైమ్ హిస్టరీ సెల్‌ఫోన్ తెరపై ప్రత్యక్షమైంది. ఇంటర్? స్టేట్? నేరస్థుడైన అతడిపై గతంలో 10 కేసులతో పాటు నాన్ బెయిలబుల్ వారంట్లు పెండింగ్‌లో ఉన్నట్లుగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. పోలీస్? స్టేషన్?కు తీసుకెళ్లి విచారించడంతో భారీ చోరీకి పథకం రచించి హైదరాబాద్ నగరం వచ్చినట్లు తేలింది. ఈ సరికొత్త టూల్? ఇలాంటి నేరాలు ఎన్నింటినో కట్టడి చేసేందుకు పోలీసులకు ఉపకరిస్తుంది.క్షణాల్లో నేరస్థులను గుర్తించేలాతెలంగాణ సీఐడీ డేటాబేస్‌లో ఉన్న దాదాపు 9.8 లక్షల మంది పాత నేరస్థుల ముఖాలతో పాటు నేర రికార్డులను ఈ టూల్ ద్వారా అనుసంధానించారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన పాత నేరస్థులతో పాటు ఇప్పటికే తెలంగాణ పోలీస్ రికార్డుల్లో ఉన్న కరడుగట్టిన అంతర్రాష్ట్ర నేరస్థుల ఫొటోలు, వివరాలు ఈ జాబితాలో ఉన్నాయి.క్షేత్రస్థాయిలో ఎవరైనా అనుమానితుడు పోలీసుల కంట పడినట్లయితే అక్కడికక్కడే క్షణాల్లో అతడిపై ఏమైనా నేరచరిత్ర ఉందా అని తెలుసుకోవడం సులభతరం అవుతుంది. గతంలో అయితే అలాంటి అనుమానితుడిని ఫొటో తీసి సీఐడీ హెడ్? క్వార్టర్?కు పంపేవారు. అక్కడి సిబ్బంది తమ డేటాబేస్‌లోని ఫొటోలతో సరిపోల్చి చెప్పాల్సి వచ్చేది. దీనివల్ల కాలయాపన జరిగేది. తాజాగా అందుబాటులోకి వచ్చిన టూల్‌తో ఈ సమస్య ఉండదు.వీడియోలతోనూ శోధించవచ్చుసీసీటీఎన్ఎస్(క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్), దర్పణ్ సహా నేర పరిశోధనకు అందుబాటులో ఉన్న వనరుల నుంచి సేకరించిన సుమారు 9.8 లక్షల ఫొటోలు, వివరాలతో కూడిన డేటాబేస్‌ను ఈ టూల్ శోధిస్తుంది. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే పోలీసులు, ఫొటోలు మాత్రమే కాకుండా వీడియో క్లిప్‌లను సైతం పంపించొచ్చు.వాటినీ యాప్ ఫేషియల్ డేటాబేస్‌లో వేగంగా శోధించగలుగుతుంది. ఈ యాప్‌ను వినియోగించిన సమయం, తేదీ, లొకేషన్?తో పాటు శోధన కార్యకలాపాల వివరాలు నిక్షిప్తమవుతాయి. టూల్ వినియోగంలో జవాబుదారీతనం పెంచేందుకు జియోట్యాగ్డ్? ఆడిట్ ట్రయల్?ను నిర్వహించనున్నారు.

హైదరాబాద్‌లో కమ్ముకుంటున్న చిమ్మచీకట్లు – ఈ నగరానికి ఏమైంది?

హైదరాబాద్ : కాలనీలు, ముఖ్యమైన? రహదారులు అనే తేడా లేకుండా హైదరాబాద్?లో పలు ప్రాంతాల్లో చిమ్మచీకట్లు నెలకొంటున్నాయి. క్యూర్ (కోర్? అర్బన్ రీజియన్) పరిధిలోని 3 మున్సిపల్ కార్పొరేషన్లలో వీధిలైట్ల నిర్వహణకు సంబంధించిన టెండర్?ను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని మూడు కార్పొరేషన్ల మున్సిపల్ కమిషనర్లే ఈ సమస్యకు ప్రధాన కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు, గంజాయి బ్యాచ్?ల ఆగడాలు, చోరీలు, దారి దోపిడీలు, ఆకతాయిల వేధింపులు వెలుగు చూస్తున్న సమస్యపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' క్షేత్రస్థాయి పరిశీలన కథనం.రెండేళ్లుగా అంధకారమే హైదరా బాద్ నగరంలో 29 మే 2017 నుంచి ఏప్రిల్ 2024 వరకు కాంట్రాక్టులో భాగంగా ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ వీధిలైట్ల నిర్వహణను చూసింది. టెండర్ గడువు పూర్తయ్యాక మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సర్కిళ్ల వారీగా కాంట్రాక్టర్లను నియమించుకుని అధికారులు నిర్వహణ పనులను పర్యవేక్షిస్తున్నారు. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు సమయంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్లను జీహెచ్ఎంసీ తిరిగి వారి మాతృ సంస్థకు పంపింది. సివిల్ ఇంజినీర్లకు అదనపు బాధ్యతగా వీధి లైట్ల నిర్వహణను అప్పగించడంతో వారు వాటిని పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. నిర్వహణ చూడటానికి అవసరమైన పరికరాల



కొనుగోలు చేయడం కూడా నిలిచిపోయింది. ఎందుకు కొనట్లేదని ఇంజినీర్లను వివరణ కోరితే, కొత్త నిర్వహణ ప్రాజెక్టు టెండరు ప్రక్రియ పూర్తయిందని చెబుతున్నారు.గంజాయి ముఠాలుసీతాఫల్‌మండి జంక్షన్? నుంచి ఇఫ్లూ(ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ) మీదుగా తార్నాక, ఓయూ రోడ్లపై ఒక్క లైటూ వెలగట్లేదు. అదే అదనుగా ఇక్కడ యువకులకు గంజాయి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని, తాగిన మత్తులో కొందరు రోడ్లపై వాహనాలు వెళుతున్న క్రమంలో నానా హంగామా చేస్తున్నారంటూ స్థానికులు తీవ్రంగా గగ్గోలు పెడుతున్నారు.బేగంపేట మారిగోల్డ్ హోటల్ నుంచి సత్యం సినిమా టాకీస్ వరకు, బేగంపేట ఫ్లైఓవర్? నుంచి సికింద్రాబాద్ వరకు ప్రధాన రహదారిపై ఏ మాత్రం లైట్లు వెలగట్లేదు. సుచిత్ర హైవేపై దిగి, కాలినడకన డెయిరీఫామ్ రోడ్డుకు వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సి వస్తోంది. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి రోడ్డు అంధకారంగా మారింది.అశోక్‌నగర్, ముషీరాబాద్ ఎక్స్‌రోడ్డు జంక్షన్?, రాంనగర్ రహదారిలో ఆర్నెల్లుగా లైట్లు వెలగట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి మాదాపూర్ వరకు పూర్తిగా చీకటిగా ఉంటోంది. ఆర్టీసీ క్రాస్? రోడ్డు స్టీలు వంతెన, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 స్టీలు బ్రిడ్జి, దుర్గం చెరువు బ్రిడ్జిపైనా చీకటిగానే ఉంటోంది. హిమాయత్‌నగర్-నారాయణగూడ, వైఎంసీఏ గ్రౌండ్-కోఠి, రాణిగంజ్-సికింద్రాబాద్, బషీర్‌బాగ్, బర్కత్‌పురా, చిలకగూడ ఎక్స్‌రోడ్డు నెలల తరబడి చీకటిమయంలోనే ఉన్నాయి.9 వేల ఫిర్యాదులుజీహెచ్?ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్? కార్పొరేషన్ల పరిధిలో వీధి దీపాలపై 9 వేల ఫిర్యాదులు పెండింగులో ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రజావాణి ఎక్స్ 'మైక్యూర్ మొబైల్ యాప్'లో వచ్చే వినతులను కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో టైమర్లు లేకపోవడంతో 24 గంటల పాటు లైట్లు వెలుగుతూనే ఉంటున్నాయి. మాన్యువల్‌గా లైట్లను వెలిగించాల్సిన ప్రాంతాలకు సంబంధించిన లైన్‌మెన్లు వెళ్లడం లేదు.

హైదరాబాద్‌లో కల్తీ పాల తయారీ గుట్టురట్టు.. 100 లీటర్ల సీజ్

హైదరాబాద్, నవంబర్ 6:



భాగ్యనగరంలో కల్తీ పాల తయారీ కలకలం రేపుతోంది. కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు పక్కా సమాచారంతో సదరు కేంద్రంపై ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై ఎస్‌వోటీ మహేశ్వరం జోన్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడిని కలిపి కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా ఇలా తయారు చేసిన కల్తీ పాలను హైదరాబాద్‌లోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో బయటపడింది.కల్తీ పాల తయారీ, సరఫరా చేస్తున్న ఆండే శ్రీశైలంను(43) పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు శ్రీశైలం.. పోచారం గ్రామంలో నివాసం ఉంటూ పాల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో100 లీటర్ల కల్తీ పాలతో పాటు1 లీటర్ హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడి ప్యాకెట్లు 35(ఒక్కోటి కిలో) అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కల్తీ పాలను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారి పట్ల కఠిన చర్యలు తప్పని పోలీసులు హెచ్చరించారు.

అక్రమాస్తుల కేసులో డీఎస్పీ భీమ్ రెడ్డికి షాక్.. బినామీ ఆస్తుల అటాచ్



హైదరాబాద్, నవంబర్ 6: నగరంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌లో ఉన్న డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డికి ఆదాయపు పన్ను శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. ఆయనకు చెందినవిగా భావిస్తున్న బినామీ ఆస్తులపై కీలక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సుమారు రూ.59.4 లక్షల విలువైన ఆస్తులను అధికారులు అటాచ్ చేశారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలోని ముత్తంగి బృందావన్ గార్డెన్స్‌లో 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు ఇళ్లను గుర్తించి జప్తు చేశారు. రికార్డుల్లో ఒక్కో ఇంటి విలువ రూ.14.2 లక్షలుగా నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఇళ్లను జీపీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ జి.కల్యాణ్ బాబు 2023 జూలైలో ఇంద్రకిరణ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఐటీ విచారణలో వెల్లడైంది. అనంతరం ఎలాంటి నగదు చెల్లింపులు జరగకుండానే ఇళ్లను ఇంద్రకిరణ్ పేరుతో బదిలీ చేసినట్లు అధికారులు ఆధారాలు సేకరించారు. ఇంద్రకిరణ్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ ఆస్తుల వెనుక అసలు లబ్ధిదారుడు డీఎస్పీ భీమ్ రెడ్డేనని అధికారులు గుర్తించినట్లు సమాచారం.

క్యూర్ పరిధిలో ఊరిస్తున్న అదృష్టం – కొందరు లబ్ధిదారులు వెనక్కి తగ్గడంతో మళ్లీ లాటరీ తీయనున్న అధికారులు



సొంతింటి కలను నిజం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద ఇప్పటికే ఎంతో మంది లబ్ధి పొందారు. అయితే ఈ పథకాన్ని క్యూర్ పరిధిలోనూ అమలు చేయాలని నిర్ణయించింది. దానికి అనుగుణంగానే సన్నాహాలు చేశారు. 'ఇందిరమ్మ ఇళ్ల టవర్స్' కోసం వేలాది దరఖాస్తులు అందాయి. వీటిని పలు దశల్లో పరిశీలించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే ఎంపికైన వారిలో కొందరు ఆర్థిక కారణాలు లేదా ఇతర కారణాల వల్ల వెనక్కి తగ్గారు. దాంతో వారి స్థానంలో మరికొందరిని మళ్లీ లాటరీ తీసి ఎంపిక చేయనున్నారు.తప్పుకున్న లబ్ధిదారులు నిర్మించనున్న ఫ్లాట్ల సంఖ్యకు సరిపడా లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ, డబ్బు చెల్లించే సమయంలో కొందరు తప్పుకున్నారు. మొదటి దశలో ప్రకటించిన 16 నియోజక వర్గాల్లో ఒకటి-రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్నింటిలోనూ మళ్లీ లాటరీ నిర్వహించాల్సి వచ్చింది. నియోజకవర్గంలో నిర్మించనున్న 480 ఫ్లాట్ల కోసం (సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 140 ఫ్లాట్లు) లబ్ధిదారులను ఎంపిక చేశారు.అంతేకాకుండా ప్రతి నియోజకవర్గానికి గరిష్ఠంగా 120 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసి వెయిటింగ్ లిస్ట్?లో ఉంచారు. ఇలా చేసినప్పటికీ, అనేక నియోజకవర్గాల్లో ఫ్లాట్ల కోసం ఎంపికైన వారు అనర్హులుగా తేలారు. వెయిటింగ్ లిస్టులో ఉన్నవారిని వారి స్థానంలో చేర్చినప్పటికీ, మొత్తం ఫ్లాట్లకు సరిపడా లబ్ధిదారులు లేరు. దీనివల్ల మళ్లీ లాటరీ నిర్వహించడం అనివార్యమైంది.దాదాపు అన్నీ నియోజక వర్గాల్లో లాటరీ లాటరీ ప్రక్రియ మొదలైనప్పుడు, ఖైరతాబాద్ నియోజకవర్గంలో మాత్రమే మళ్లీ లాటరీ అవసరమవుతుందని అధికారులు భావించారు. కానీ, దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఒకవేళ దరఖాస్తుదారుడు తప్పు నియోజకవర్గాన్ని ఎంచుకున్నట్లయితే వారు లాటరీలో గెలిచినప్పటికీ వారిని పరిగణనలోకి తీసుకోరు. ఒకవేళ వారు నిజంగానే అర్హులని తేలితే వారు ప్రస్తుతం ఉంటున్న నియోజకవర్గంలో నిర్మిస్తున్న టవర్లలో ప్రాధాన్యత కల్పించాలని హౌసింగ్ బోర్డు యోచిస్తోంది. మిగిలిన ఫ్లాట్లకు ఈనెల 4న లాటప్రస్తుతం ఖైరతాబాద్‌లో లాటరీ ద్వారా కేటాయించాల్సిన ఫ్లాట్లు చాలా ఉన్నట్లు సమాచారం. (ఇన్‌స్టాల్‌మెంట్లు) చెల్లించిన వారి వివరాలను, ఖాళీగా ఉన్న ఫ్లాట్ల వివరాలను అధికారులు సేకరించారు. దీని ఆధారంగా, 4వ తేదీన ఆన్‌లైన్ ద్వారా లాటరీ నిర్వహించనున్నారు.

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

వన్డేల్లో గిల్ నంబర్ వన్.. టాప్-10లోకి విరాట్ కోహ్లీ ఎంట్రీ



2026లో వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా టాప్-10లోకి చేరాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో కోహ్లీ 74 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ప్రదర్శనతో ఈ ఏడాది వన్డేల్లో అతడి పరుగుల సంఖ్య 626కు చేరింది. గిల్, కోహ్లీ మాత్రమే ఈ జాబితాలో చోటు దక్కించుకున్న భారత ఆటగాళ్లుగా నిలిచారు.68 పరుగులు చేస్తే గిల్ ఖాతాలో 1000 రన్స్‌శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది వన్డేల్లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో 37 పరుగులు చేసిన అతడి మొత్తం స్కోరు 932కు చేరింది. 12 ఇన్నింగ్స్‌లో 103.55 సగటుతో పరుగులు సాధించాడు. అతడి స్ట్రైక్ రేట్ 115కు పైగా ఉంది. ఇప్పటివరకు మూడు సెంచరీలు, ఐదు అర్ధ సెంచరీలు సాధించాడు. ఇందులో ఒక డబుల్ సెంచరీ కూడా ఉంది. మరో 68 పరుగులు చేస్తే 2026లో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయిని అందుకుంటాడు.గిల్‌కు తర్వాత ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ రెండో స్థానంలో ఉన్నాడు. అతడు 13 ఇన్నింగ్స్‌లో 737 పరుగులు చేశాడు. గిల్ కంటే డకెట్ ఒక ఇన్నింగ్స్ ఎక్కువగా ఆడినా, పరుగుల్లో మాత్రం 195 వెనుకబడి ఉన్నాడు. శ్రీలంక ఆటగాడు పవన్ రత్నాయకే 692 పరుగులతో మూడో స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ 680 పరుగులతో నాలుగో స్థానంలో ఉన్నాడు. గిల్ నిలకడగా పరుగులు సాధిస్తుండటంతో ఈ ఏడాది అగ్రస్థానాన్ని అందుకోవడం ఇతర బ్యాటర్లకు సవాలుగా మారింది.2026లో అత్యధిక వన్డే పరుగులు చేసిన టాప్-10 బ్యాటర్లువిరాట్ కోహ్లీ 10 మ్యాచ్‌ల్లో 626 పరుగులు చేసి ఈ జాబితాలో పదో స్థానంలో ఉన్నాడని అందించిన గణాంకాలు చెబుతున్నాయి. అతడి సగటు 69.55గా ఉంది. మరోవైపు జో రూట్ 680 పరుగులతో కోహ్లీ కంటే ముందున్నాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో కోహ్లీ మరిన్ని పరుగులు సాధిస్తే తన స్థానాన్ని మెరుగుపరుచుకునే అవకాశం ఉంది. ఈ ఏడాది అత్యధిక పరుగులు చేసిన టాప్-10 బ్యాటర్ల జాబితా ఇలా ఉంది.

రూ.18 వేల జీతంతో కెరీర్ ప్రారంభం..



ఒకప్పుడు నెలకు రూ.18,000 జీతంతో తన కెరీర్‌ను ప్రారంభించిన 26 ఏళ్ల అర్జున్ పర్మార్.. ఇప్పుడు సంవత్సరానికి సుమారు రూ.50 లక్షలు సంపాదిస్తున్నాడు. కేవలం మూడేళ్లలోనే అతని ఆర్థిక ఆస్తులు దాదాపు రూ.65 నుండి రూ.75 లక్షలకు పెరిగాయి. ఈ సమయంలో అతను తన ఆదాయాన్ని పెంచుకోవడమే కాకుండా, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, అత్యవసర నిధులు, కుటుంబ బాధ్యతలను సమతుల్యం చేసుకోవడం కూడా నేర్చుకున్నాడు.అయితే అర్జున్ ప్రయాణం కేవలం మంచి ఉద్యోగం, పెరుగుతున్న జీతం కథ మాత్రమే కాదు. ఈ కాలంలో అతను ఉద్యోగం కోల్పోయే షాక్‌ను కూడా ఎదుర్కొన్నాడు. మే 2026లో కంపెనీ ఉద్యోగుల తొలగింపు సమయంలో అతను తన ఉద్యోగాన్ని కోల్పోయాడు. అయితే సుమారు రూ.6 లక్షల అత్యవసర పొదుపు ఆ కష్టకాలంలో అతనికి సహాయపడింది. ఆ తర్వాత, సెప్టెంబర్ 2026లో అతను సుమారు రూ.50 లక్షల వార్షిక జుజుతో కొత్త ఉద్యోగంలో చేరాడు.
బాగా సంపాదించడంతో పాటు, డబ్బు ఆదా చేయడం, తెలివిగా పెట్టుబడి పెట్టడం కష్టకాలానికి సిద్ధంగా ఉండటం ప్రాముఖ్యతను అర్జున్ లైఫ్‌స్టైల్ వివరిస్తుంది. అతని ప్రయాణం, యువ ఉద్యోగ నిపుణులకు డబ్బుకు సంబంధించిన ఏడు ముఖ్యమైన పాఠాలను అందిస్తుంది.1. మీ మొదటి జీతం మీ భవిష్యత్తును నిర్ణయించనివ్వకండి:
ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, అర్జున్ పర్మార్ మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిన్‌లో ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు. అతని తండ్రి ఒక చిన్న ఎలక్ట్రికల్ వస్తువుల వ్యాపారాన్ని నడుపుతున్నారు. 2023లో తన చదువు పూర్తి చేసిన తర్వాత అతను టెక్ మహీంద్రాలో సాఫ్ట్‌వేర్ ట్రైనీ, డెవలపర్‌గా ఉద్యోగం సంపాదించాడు. అతని వార్షిక ప్యాకేజీ సుమారుగా రూ.2.2 లక్షలు కాగా, అతను నెలకు సుమారు రూ.18,000 జీతం సంపాదించాడు. తన కళాశాల స్నేహితులలో కొందరు అతని కంటే ఎక్కువ సంపాదిస్తున్నప్పటికీ, అతను తన మొదటి జీతం తన భవిష్యత్తును నిర్ణయించేలా అనుమతించలేదు. అతను ప్రతి నెలా తన తల్లిదండ్రులకు సుమారు 5,000 నుండి 7,000 రూపాయలు పంపేవాడు. అంతేకాకుండా, 2023 చివరిలో అతను ఒక ఇండెక్స్ ఫండ్‌లో 5,000 రూపాయలతో తన మొదటి మ్యూచువల్ ఫండ్ యాత్రని ప్రారంభించాడు.2. ఖర్చులను తగ్గించుకుంటూ ఆదాయాన్ని పెంచుకోవడంపై దృష్టి పెట్టండి:
అర్జున్‌కు అక్టోబర్ 2024లో మొదటి పెద్ద జీతం పెంపు లభించింది. టెక్ మహీంద్రాలో సుమారు 15 నెలలు పనిచేసిన తర్వాత, అతను యాక్సెంచర్‌లో చేరాడు. అక్కడ అతని వార్షిక జీతం సుమారు రూ.12 లక్షలకు (సుమారు $1.2 మిలియన్లు) పెరిగింది. అతని నెలసరి స్థూల జీతం సుమారు రూ.1 లక్షకు (సుమారు $100,000) చేరుకుంది.
ఈ సమయంలో అతను ఉజ్జయిన్ నుండి బెంగళూరుకు మారాడు. అక్కడ జీవన వ్యయాలు ఎక్కువగా ఉండేవి. అయినప్పటికీ, అతను మొదట్లో ఖరీదైన జీవనశైలికి దూరంగా ఉన్నాడు. అతను తన సహోద్యోగులతో కలిసి ఒక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తూ, తన నెలవారీ ఖర్చులను రూ.45,000 లోపు ఉంచుకున్నాడు.

ఐపీఎల్‌లో రూ.40 కోట్ల బ్లాక్‌మెయిల్ కలకలం.. ఆటగాళ్ల డిమాండ్లతో యజమానులకు టెన్షన్



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ఇంకా సమయం ఉండగానే ఆటగాళ్ల ధరలపై ఆసక్తికర చర్చ మొదలైంది. వచ్చే ఏడాది జరగనున్న మెగా వేలానికి ముందు కొందరు స్టార్ ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు క్రిక్‌బజ్ నివేదిక వెల్లడించింది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య నలుగురు ఆటగాళ్ల మార్పిడి పూర్తయింది. రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్ జట్ల మార్పు కూడా అధికారికంగా జరిగింది. హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై మాత్రం ఇంకా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.
రిటెన్షన్ కోసం రూ.40 కోట్లు
క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. కొందరు అగ్రశ్రేణి ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు సమాచారం. వేలంలోకి వస్తే భారీ ధర పలికే అవకాశం ఉందని భావిస్తున్న ఆటగాళ్లు ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ డిమాండ్ చేసిన ఆటగాళ్ల పేర్లను నివేదిక వెల్లడించలేదు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక ఆటగాడి కోసం వేలంలో చెల్లించిన అత్యధిక ధర రూ.27 కోట్లు. 2025 వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఈ మొత్తానికి కొనుగోలు చేసింది. ఇప్పుడు రూ.40 కోట్ల రిటెన్షన్ డిమాండ్ నిజమైతే ఐపీఎల్‌లో ఆటగాళ్ల ధరల చర్చ మరింత వేడెక్కనుంది.
50 కోట్లకు పెరిగే అవకాశం
ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక్కో జట్టుకు ఆటగాళ్ల కొనుగోలు కోసం రూ.120 కోట్ల పర్స్ అందుబాటులో ఉంది. వచ్చే ఏడాది జరిగే మెగా వేలానికి ఈ మొత్తాన్ని సుమారు రూ.150 కోట్లకు పెంచే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. 2027 వేలం ప్రస్తుత వేలం చక్రంలో చివరి మినీ వేలం కానుంది. ఇందులో చాలా జట్లకు ఐదు నుంచి ఆరు ఖాళీలు మాత్రమే ఉండే అవకాశం ఉంది. అయితే 2028 సీజన్‌కు ముందు జరిగే మెగా వేలంలో జట్లు తమ ఆటగాళ్ల బృందాన్ని కొత్తగా నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఈ మెగా వేలం 2027 డిసెంబర్‌లో జరిగే అవకాశం ఉందని కథనంలో పేర్కొన్నారు.
నవంబర్ 17 వరకు రిటెన్షన్ జాబితా గడువు
ఐపీఎల్ 2027 మినీ వేలానికి సంబంధించి ఆటగాళ్లను కొనసాగించే, విడుదల చేసే జాబితాలను సమర్పించేందుకు బీసీసీఐ గడువును రెండు రోజులు పొడిగించింది. తొలుత నవంబర్ 15గా నిర్ణయించిన చివరి తేదీని నవంబర్ 17కు మార్చింది. ఇక ఆటగాళ్ల వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనుంది.

: గ్లోబల్ మార్కెట్లలో భారీ పతనం.. కొవిడ్ తర్వాత నాస్‌డాక్‌కు అతిపెద్ద షాక్!



గ్లోబల్ మార్కెట్లను అమ్మకాల సునామీ ముంచెత్తింది. కొవిడ్ కాలం తర్వాత అమెరికా నాస్‌డాక్ సూచీ అత్యంత తీవ్రమైన పతనాన్ని నమోదు చేసింది. అమెరికా మార్కెట్లు కరెక్షన్ జోన్‌లోకి ప్రవేశించగా, ఆసియా మార్కెట్లలోనూ అమ్మకాల తీవ్రత కనిపించింది. దక్షిణ కొరియాకు చెందిన కోస్పీ సూచీ లోయర్ సర్క్యూట్‌ను తాకింది. మరోవైపు జపాన్, తైవాన్ స్టాక్ ఎక్స్ఛేంజీలు బేర్ మార్కెట్ పరిధిలోకి వెళ్లాయి. ముఖ్యంగా టెలికాం, సెమీకండక్టర్, చిప్ తయారీ రంగాల షేర్లలో భారీ అమ్మకాలు నమోదయ్యాయి.ఇక ప్రపంచవ్యాప్తంగా మాంద్యం భయాలు పెరుగుతుండటంతో ఇన్వెస్టర్లు రిస్క్‌తో కూడిన ఈక్విటీ పెట్టుబడుల నుంచి వెనక్కి తగ్గుతున్నారు. తమ పెట్టుబడులకు భద్రత కల్పించుకునే క్రమంలో యూఎస్ డెట్ సాధనాలు, జపనీస్ యెన్, స్విస్ ఫ్రాంక్ వంటి సురక్షిత పెట్టుబడి మార్గాల వైపు మొగ్గు చూపుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు కూడా వారాంతంలో తీవ్ర క్షీణతను సూచించాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో తీవ్ర అమ్మకాల ఒత్తిడి కొనసాగుతున్నప్పటికీ, భారత స్టాక్ మార్కెట్లలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు కొనుగోళ్లను కొనసాగించడం ఆసక్తికరంగా మారింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లుగా విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్లలో నికర కొనుగోళ్లు జరుపుతున్నారు. 2021 ఫిబ్రవరి తర్వాత అత్యధిక స్థాయిలో క్యాష్ మార్కెట్‌లో కొనుగోళ్లు చేపట్టిన విదేశీ ఇన్వెస్టర్లుగా నిలిచారు. అయితే, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల వైఖరిలో మాత్రం మార్పు కనిపించింది. 2009 తర్వాత అతిపెద్ద స్థాయిలో విక్రయాలు నమోదు కావడం దేశీయ మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు నిఫ్టీ సాంకేతిక సూచిక అయిన రిలేటివ్ స్ట్రెంత్ ఇండెక్స్ 75 పాయింట్లకు చేరింది. ఇది గత రెండేళ్లలో నమోదైన అత్యధిక స్థాయి. మార్కెట్‌లో కొనుగోళ్ల జోరు అధికంగా ఉన్నట్లు ఈ స్థాయి సూచిస్తోంది. అయితే ఆర్ఎస్ఐ అధిక స్థాయికి చేరుకోవడంతో సమీప కాలంలో మార్కెట్‌లో కొంత విరామం లేదా స్వల్ప కరెక్షన్ వచ్చే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.
మొత్తంగా ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొంది. అంతర్జాతీయ పరిణామాలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు, మార్కెట్ సాంకేతిక సూచికలు రానున్న సెషన్లలో కీలకంగా మారనున్నాయి.

భారత్, న్యూజిలాండ్ రెండో వన్డేపై వరుణుడి పంజా.. మ్యాచ్ రద్దు?



భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో రెండో మ్యాచ్‌కు వరుణుడు అడ్డంకిగా మారనున్నాడు. తొలి వన్డేలో వర్షం కారణంగా డీఎల్ఎస్ పద్ధతిలో విజయం సాధించిన టీమిండియాకు ఇప్పుడు మరోసారి అదే సమస్య ఎదురయ్యేలా కనిపిస్తోంది. నవంబర్ 7న వెల్లింగ్టన్‌లోని హెచ్ఎన్ఆర్ఐ స్టేడియంలో రెండో వన్డే జరగనుంది. అయితే అక్కడి వాతావరణ పరిస్థితులు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మ్యాచ్ పూర్తిగా జరగకపోవచ్చని వాతావరణ అంచనాలు సూచిస్తున్నాయి.వంబర్ 7న వెల్లింగ్టన్‌లో వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అదే సమయంలో వర్షం పడే సూచనలు ఉండటం టీమిండియాకు ఇబ్బందిగా మారింది. కొన్ని వాతావరణ అంచనాల ప్రకారం రోజంతా వర్షం కురిసే అవకాశం 60 నుంచి 75 శాతం వరకు ఉంది. శుక్రవారం కూడా వర్షం కారణంగా ఇరు జట్ల ప్రాక్టీస్ షెడ్యూళ్లు మారాయి. న్యూజిలాండ్ జట్టు ఇండోర్‌లో ప్రాక్టీస్ చేయగా, భారత జట్టు శిక్షణను రద్దు చేసుకుని హోటల్‌కే పరిమితమైంది.
గంటల వారీగా వర్షం అంచనాలు ఇవే
మధ్యాహ్నం 3 గంటలకు వర్షం పడే అవకాశం 55 శాతంగా ఉండగా, 4 గంటలకు ఇది 60 శాతానికి పెరగనుంది. సాయంత్రం 5 గంటలకు 20 శాతం, 6 గంటలకు 15 శాతం, 7 గంటలకు 20 శాతంగా వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఈ సమయంలో మ్యాచ్ కొనసాగేందుకు కొంత అవకాశం కనిపిస్తోంది. అయితే రాత్రి 8 గంటలకు వర్షం ముప్పు మళ్లీ 43 శాతానికి చేరనుంది. రాత్రి 9 గంటలకు 47 శాతం, 10 గంటలకు 51 శాతం, 11 గంటలకు 40 శాతం వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు అంచనా. దీంతో మ్యాచ్‌కు పలుమార్లు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది.కోహ్లీ ఇన్నింగ్స్‌తో భారత్ విజయం
ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో భారత్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో వర్షం రావడంతో డీఎల్ఎస్ పద్ధతిలో లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా మార్చారు. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 51 బంతుల్లో 74 పరుగులతో అద్భుతంగా ఆడాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 37 పరుగులు చేశాడు. దీంతో భారత్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.
మ్యాచ్ రద్దయితే సిరీస్ పరిస్థితి ఏంటి?
రెండో వన్డే పూర్తిగా వర్షం కారణంగా రద్దయితే ఇరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది. అప్పుడు భారత్ సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని కొనసాగిస్తుంది. అయితే వర్షం మధ్యలో తగ్గి మ్యాచ్ నిర్వహించేందుకు అవకాశం వస్తే ఓవర్లను కుదించి డీఎల్ఎస్ పద్ధతిలో ఫలితాన్ని నిర్ణయించే వీలుంటుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ నవంబర్ 7న ఉదయం 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. టాస్ ఉదయం 7 గంటలకు జరగనుంది.

రైల్వే టికెట్ల ధరలు తగ్గింపు.. ఏకంగా రూ.75 డౌన్.. ప్రయాణికులకు భారీ గుడ్ న్యూస్..



ప్రయాణికులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ తెలిపింది. కొన్ని రైళ్లల్లో టికెట్ ధరలను తగ్గించనున్నట్లు ప్రకటించింది. 2027 జనవరి 1 నుంచి ఈ తగ్గింపు అమల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. క్లాస్‌ను బట్టి ఒక్కో టికెట్‌పై రూ.15 నుంచి రూ.75 వరకు తగ్గవచ్చు. దేశవ్యాప్తంగా ఏకంగా 40కిపైగా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. వేగం అందుకోనందున జనవరి 1 నుంచి ఈ రైళ్లకు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ హోదా తప్పించి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు టికెట్ ధరలు వేర్వేరుగా ఉంటాయి. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని టికెట్ ధరలే వీటికి వర్తించనున్నాయి. దాదాపు 47 రైళ్లల్లో టికెట్ ఛార్జీలు తగ్గనున్నాయి.గంటకు 55 కిలోమీటరల్ వేగం అందుకోవడంలో వైఫల్యం చెందినందుకు దేశంలోని 47 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జనవరి 1 నుంచి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగానే పరిగణించనున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. సూపర్ ఫాస్ట్ హోదాను తొలగించి సాధారణ ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడపనుంది. దీంతో వీటిల్లో టికెట్ల ధరలు తగ్గుతుండటం సామాన్య ప్రయాణికులకు ఊరటగా చెప్పవచ్చు. అలాగే ఈ రైళ్ల నెంబర్లు, సర్ ఛార్జ్ మారనుండగా.. టైమ్ షెడ్యూల్ ఎప్పటిలాగే ఉంటుంది. రైల్వే నిబంధనల ప్రకారం సూపర్ ఫాస్ట్ ట్రైన్ రెండు దిశల్లోనూ కనీసం గంటకు 55 కిలోమీటర్ల వేగంతో వెళ్లాల్సి ఉంటుంది. రైల్వేశాఖ పరిశీలనలో ఈ రైళ్లు వేగాన్ని అందుకోలేకపోయినట్లు తేలింది. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్‌లుగా వాటిని మార్చనున్నారు. సెంట్రల్ రైల్వే పరిధిలో జూమీ-పూణే ప్రగతి, గూ-అయోధ్య కంటోన్మెంట్ తులసితో సహా 18 సర్వీసులు ఉన్నాయి. ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో సప్త క్రాంతితో సహా 20 సర్వీసులు ఉన్నాయి. తానక్‌పూర్-ఢిల్లీ, డెహ్రాడూన్-కాఠ్‌గోడమ్‌తో సహా మరో ఎనిమిది ఉత్తరాఖండ్ మార్గాలు ఉండగా.. గోవా ఎక్స్‌ప్రెస్ కూడా జాబితాలో ఉంది.
చార్జీలు ఎంత తగ్గుతాయంటే..?
ఈ రైళ్లల్లో జనవరి 1 నుంచి సెకండ్ క్లాస్ టికెట్ల ధర రూ.15, స్లీపర్ క్లాస్ చార్జీ రూ.30, ఏసీ చైర్ కార్, థర్డ్ టైర్, సెకండ్ టైర్ టికెట్ ధర రూ.45, ఏసీ ఫస్ట్ క్లాస్ టికెట్ల ధర రూ.75

ప్రజా అక్షర న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...



ఆ పాట కోసం చాలా కష్టపడా

గుర్తింపు తెచ్చుకున్న నటి అంజలి, 2016లో విడుదలైన అల్లు అర్జున్ చిత్రం "సరైనోడు"లోని ఐటెం సాంగ్‌లో కనిపించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. తనను ఆ క్యారెక్టర్‌లో చూసిన వారు "అంజలినేనా?" అని కళ్లు నలుముకుని చూశారని ఆమె తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. ఈ ఐటెం సాంగ్‌ను ఒప్పుకోవడానికి గల కారణాలను, షూటింగ్ అనుభవాలను, అల్లు అర్జున్‌తో కలిసి పనిచేసిన తీరును అంజలి ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.సాధారణంగా నటిగా ఒక ఇమేజ్ ఉన్నప్పుడు ఐటెం సాంగ్స్ చేయడానికి చాలా ఆలోచిస్తారు. అయితే అంజలి ఈ పాటను ఒప్పుకోవడానికి వెనుక పెద్దగా ప్రణాళికలేమీ లేవని స్పష్టం చేశారు. "నాకు సడన్‌గా నచ్చింది చేయాలనిపించింది. పాట చాలా బాగా నచ్చింది. సరదాగా ఉంటుంది కదా, ఒకసారి ప్రయత్నిద్దాం అనిపించింది" అని ఆమె వెల్లడించారు. అదృష్టవశాత్తు ఆ పాట పెద్ద హిట్ అవ్వడంతో ఆమె నిర్ణయం సరైనదని రుజువైంది.సాధారణంగా నటిగా ఒక ఇమేజ్ ఉన్నప్పుడు ఐటెం సాంగ్స్ చేయడానికి చాలా ఆలోచిస్తారు. అయితే అంజలి ఈ పాటను ఒప్పుకోవడానికి వెనుక పెద్దగా ప్రణాళికలేమీ లేవని స్పష్టం చేశారు. "నాకు సడన్‌గా నచ్చింది చేయాలనిపించింది. పాట చాలా బాగా నచ్చింది. సరదాగా ఉంటుంది కదా, ఒకసారి ప్రయత్నిద్దాం అనిపించింది" అని ఆమె వెల్లడించారు. అదృష్టవశాత్తు ఆ పాట పెద్ద హిట్ అవ్వడంతో ఆమె నిర్ణయం సరైనదని రుజువైంది.ఈ పాట కోసం అంజలి ఎంత కష్టపడ్డారో ఆమె మాటల్లోనే తెలిసింది. "ఆ సాంగ్‌కి నేను యాక్చువల్‌గా చాలా హార్డ్‌వర్క్ చేశాను. ఎందుకంటే, అప్పుడు నాకు ఆ సాంగ్, బాలకృష్ణ గారితో చేసిన డిక్టేటర్ ఇంటర్వెల్ బ్లాక్ కలిపి సైమల్టేనియస్‌గా జరుగుతూ ఉండేది" అని తెలిపారు. రాత్రిపూట "సరైనోడు" పాట షూటింగ్‌లో పాల్గొని, మరుసటి రోజు ఉదయం "డిక్టేటర్" టాకీ పోర్షన్ షూట్‌కు వెళ్లడం, తిరిగి వచ్చి రాత్రి "సరైనోడు" సాంగ్ షూట్ చేయడం ఇలాగే చేశామని ఆమె గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో దర్శకుడు బోయపాటి శ్రీను తన అలసటను గమనించి, "చాలా టైర్డ్‌గా ఉన్నారు, వెళ్లి ఒక గంట విశ్రాంతి తీసుకోండి" అని చెప్పడం తనకు ఇప్పటికీ బాగా గుర్తుందని అంజలి పేర్కొన్నారు.

ఈ పాట కోసం అంజలి ఎంత కష్టపడ్డారో ఆమె మాటల్లోనే తెలిసింది. "ఆ సాంగ్‌కి నేను యాక్చువల్‌గా చాలా హార్డ్‌వర్క్ చేశాను. ఎందుకంటే, అప్పుడు నాకు ఆ సాంగ్, బాలకృష్ణ గారితో చేసిన డిక్టేటర్ ఇంటర్వెల్ బ్లాక్ కలిపి సైమల్టేనియస్‌గా జరుగుతూ ఉండేది" అని తెలిపారు. రాత్రిపూట "సరైనోడు" పాట షూటింగ్‌లో పాల్గొని, మరుసటి



అంతర్జాతీయ వేదికపై విజయ్ సేతుపతి

తమిళ చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ సేతుపతి మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకోబోతున్నారు. కేవలం దక్షిణాది సినిమాలకే పరిమితం కాకుండా, తన నటనతో దేశవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న ఈ నటుడు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినీ ప్రతిభకు ప్రతినిధిగా నిలవబోతున్నారు. 54వ ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేదికలో అవార్డు ప్రెజెంటర్‌గా వ్యవహరించే అవకాశం దక్కించుకున్నారు. ఈ వార్తతో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. నవంబర్ 23, 2026న న్యూయార్క్‌లో 54వ ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేడుక జరగనుంది. ఈ వేడుకలో అవార్డులు అందించే ప్రెజెంటర్లలో విజయ్ సేతుపతి కూడా ఒకరిగా ఉండనున్నారు. అంతే కాదు ఈ ఘనత సాధించిన తొలి భారతీయ నటుడిగా విజయ్ సేతుపతి చరిత్ర సృష్టించబోతున్నారు.గతంలో ప్రియాంక చోప్రా 2016లో జరిగిన 68వ ప్రైమ్‌టైమ్ ఎమ్మీ అవార్డుల వేడుకలో హాలీవుడ్ నటుడు టామ్ హిడిల్‌స్టన్‌తో కలిసి అవార్డును అందించారు. అయితే ఇంటర్నేషనల్ ఎమ్మీ వేడుకలో ప్రెజెంటర్‌గా వ్యవహరించడం విజయ్‌కు ప్రత్యేకమైన గుర్తింపుగా నిలవనుంది. ఈ అంతర్జాతీయ వేదికపై భారతీయ ప్రతిభకు మరిన్ని అవకాశాలు కల్పించడంలో నిర్మాత, ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ బోర్డు సభ్యురాలు కవితా గుప్తా కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో హాస్యనటుడు వీర్ దాస్‌ను ఇంటర్నేషనల్ ఎమ్మీ వేడుకకు హోస్ట్‌గా తీసుకురావడంలోనూ ఆమె పాత్ర ఉంది.ఇక విజయ్ సేతుపతి సినిమాల విషయానికొస్తే ఇటీవల బత్తా అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. 1986 నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో ఆయన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించారు. అలాగే విజయ్ సేతుపతి చేతిలో పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. ముఖ్యంగా దర్శకుడు

ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఈ అమ్మడే



తెలుగు చిత్రసీమలో హీరోయిన్స్ మాత్రమే కాకుండా, బలమైన సహాయక పాత్రలతో ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసే నటీమణులు కొందరే ఉంటారు. కొన్నిసార్లు వీరు తమ అద్భుతమైన నటన, ఆకట్టుకునే గ్లామర్‌తో కొన్నిసార్లు మెయిన్ హీరోయిన్ కంటే ఎక్కువగా గుర్తుండిపోతారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న నటి ఒక్కరు. ఆ ముద్దుగుమ్మను గుర్తుపట్టారా.? చాలా సినిమాల్లో తన క్యూట్ నటనతో ప్రేక్షకులను కవ్వించినా అదితి మ్యాకల్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా వచ్చిన ట్రెండ్ సెట్టర్ మూవీ 'అర్జున్ రెడ్డి'. ఈ సినిమా విజయ్ దేవరకొండకు స్టార్‌డమ్ తెచ్చిపెట్టడమే కాకుండా, అందులో నటించిన ప్రతి ఒక్కరికీ మంచి గుర్తింపునిచ్చింది. ఈ చిత్రంలో విజయ్ ఫ్రెండ్ పాత్రలో నటించి, తన నటనతో ప్రేక్షకులకు దగ్గరైంది అదితి మ్యాకల్. అదితికి చిన్నతనం నుంచే కళలపై ఎంతో మక్కువ. చిన్న వయసులోనే కూచిపూడి నృత్యంలో శిక్షణ పొంది పలు వేదికలపై ప్రదర్శనలు ఇచ్చింది. ఆ తర్వాత ఫ్యాషన్ డిజైనింగ్ పూర్తి చేసి, పలు మోడలింగ్ షోలలో సందడి చేసింది. నటనపై ఉన్న మక్కువతో మొదట యూట్యూబ్ వెబ్‌సిరీస్‌లు, షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ప్రయాణం ప్రారంభించింది.'పాప పి సుశీల', 'ముద్దపప్పు ఆవకాయ్', 'పాష్ పోరీస్' వంటి ప్రసిద్ధ వెబ్ సిరీస్‌లలో నటించి మంచి పేరు తెచ్చుకుంది. వెబ్ సిరీస్‌ల నుంచి వెండితెరకు ప్రమోట్ అయిన అదితి, 'అర్జున్ రెడ్డి'తో పాటు 'అమీ తుమీ', 'రాధ', 'మిఠాయ్', 'దెబ్బకు ఠా.. దొంగల ముఠా', 'నేనులేని నా ప్రేమకథ' వంటి చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించింది. కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా కనిపించినప్పటికీ, క్యారెక్టర్ ఆర్టిస్టుగానే ఆమెకు మంచి గుర్తింపు లభించింది. సినిమాల్లో ఎక్కువగా నటనతో ఆకట్టుకున్న ఈ వయ్యారి, సోషల్ మీడియాలో మాత్రం తన స్టైలిష్ అండ్ గ్లామరస్ పిక్స్‌తో నెటిజన్లను ఆశ్చర్యపరుస్తోంది. రీసెంట్ గా ఓ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న అదితి మ్యాకల్ తన అందంతో అందరి దృష్టిని ఆకర్షించింది.సింపుల్ లుక్ లోనే కనిపించినప్పటికీ ఈ అమ్మడి అందానికి అందరూ ఫిదా అయ్యారు. చీరకట్టులో ఎంతో అందంగా ఉన్న ఈ సుందరి ఫోటోలు,



రామాయణంలో మరో సర్‌ప్రైజ్..! కీలక పాత్రలో కనిపించిన టాలీవుడ్ విలన్.. ఎవరో గుర్తుపట్టారా.?

టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ప్రస్తుతం ఎక్కడ చూసినా రామాయణ సినిమా గురించే చర్చ జరుగుతోంది. భారీ బడ్జెట్‌తో, అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ పౌరాణిక చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా సినిమాలోని స్టార్ కాస్టింగ్, పాత్రల చిత్రీకరణ, విజువల్ ఎఫెక్ట్స్ గురించి సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా చివర్లో ఇచ్చిన ఓ సర్‌ప్రైజ్ తెలుగు ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న రామాయణ సినిమాపై మొదటి నుంచే భారీ హైప్ క్రియేట్ అయింది. భారీ బడ్జెట్, అద్భుతమైన విజువల్స్‌తో ఈ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, ప్రమోషనల్ కంటెంట్ ఆయన పాత్రపై అంచనాలను పెంచాయి.సీతమ్మ పాత్రలో సాయిపల్లవి కనిపిస్తుండగా, రావణాసురుడిగా కన్నడ స్టార్ హీరో యశ్ నటిస్తున్నారు. వీరిద్దరి పాత్రలపై కూడా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. బాలీవుడ్ సీనియర్ హీరో సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రను పోషిస్తున్నారు. అయితే సినిమా ప్రమోషన్లలో ఆయన లుక్‌ను పూర్తిగా రివీల్ చేయకపోవడంతో హనుమంతుడిగా సన్నీ ఎలా కనిపించబోతున్నారనే ఆసక్తి మరింత పెరిగింది. మొదటి భాగం చివర్లో హనుమంతుడి పాత్రను పరిచయం చేస్తూ హనుమాన్ చాలీసాను వినిపించడం ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని కలిగిస్తోంది. రెండో భాగంపై ఆసక్తి పెంచేలా ఈ సన్నివేశాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. హనుమంతుడిగా సన్నీ డియోల్ ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఆయన పూర్తి రూపాన్ని చూపించకపోవడం అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. రెండో భాగంలో ఆయన పాత్రకు మరింత ప్రాధాన్యం ఉండనుందని ప్రేక్షకులు భావిస్తున్నారు. ఇక సినిమా ఎండ్ టైటిల్స్‌లో రావణాసురుడి కుమారుడు ఇంద్రజిత్ అలియాస్ మేఘనాథుడి పాత్రను పరిచయం చేయడం మరో ఆసక్తికరమైన అంశం. ఈ పాత్రలో బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కనిపించడం తెలుగు ప్రేక్షకులకు సర్‌ప్రైజ్‌గా మారింది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమాతో రాఘవ్



సమ్మర్ హాలీడేస్ సినిమా రివ్యూ..

రావూరి వెంకటేష్ అలియాస్ =ఎ (అరుణ్ దేవ్) ఎప్పుడూ చదువుల్లోనే ఉండాలని.. ఆ విషయంలో రాజీ పడకూడదని అతని తండ్రి (హర్షవర్ధన్) కఠినంగా ప్రవర్తిస్తుంటాడు. కానీ, ఆర్వీకి మాత్రం కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా బయటి ప్రపంచాన్ని చూడాలనే కోరిక ఉంటుంది. తండ్రికి ఇది ఇష్టం ఉండదు. ఈ నేపథ్యంలో 2001 వేసవి సెలవుల్లో ఆర్వీ వాళ్ల అమ్మ జానకి (వాసుకి) అతడిని తోటవారిపాలెంలోని వాళ్ల అమ్మమ్మ గారింటికి తీసుకువెళుతుంది. అక్కడ =ఎకి చదువులంటే పెద్దగా ఆసక్తి లేని, డబ్బు సంపాదించి లైఫ్‌ని ఎంజాయ్ చేయాలనుకునే ఖఎ అలియాస్ కాశీ వెంకటేశ్వర్లు (రోహన్ రాయ్) పరిచయం అవుతాడు. ఇద్దరి ఆలోచనలు వేరైనా, వారిద్దరూ త్వరగానే మంచి మిత్రులుగా మారిపోతారు. ఆ తర్వాత వాళ్ళ జీవితాల్లో చోటుచేసుకున్న పరిణామాలే ఈ సినిమా కథ.

కథనం:సినిమా మొదలవ్వడమే ప్రేక్షకులను ఒక అందమైన గతం వైపు తీసుకువెళుతుంది. పట్నంలో చదువుల ఒత్తిడి, కఠినమైన తండ్రి భయం మధ్య నలిగిపోయే ఒక పిల్లాడు.. వేసవి సెలవులొస్తే చాలు అమ్మమ్మ ఊరికి ఎప్పుడు వెళ్దామా అని ఎదురుచూసే ఆనాటి రోజులను డైరెక్టర్ కళ్లకు కట్టినట్లు చూపించాడు. ఫస్టాఫ్ మొత్తం దాదాపుగా 90వ దశకం నాటి జ్ఞాపకాల చుట్టూనే చాలా ఆహ్లాదంగా సాగుతుంది. మామిడి తోటల్లో స్నేహితులతో కలిసి అల్లరి చేయడం, ఊరి చెరువుల్లో ఈతకు వెళ్లడం, మండుటెండలో గల్లీ క్రికెట్ ఆడటం లాంటి సీన్స్ చూస్తున్నప్పుడు ప్రతి ఒక్కరికీ తమ బాల్యం గుర్తుకురాక మానదు. దర్శకుడు ఈ వాతావరణాన్ని ఎక్కడా బలవంతంగా ఇరికించినట్లు కాకుండా కథలో బాగంగా చాలా నేచురల్‌గా తీర్చిదిద్దాడు. చదువులంటే ఇష్టం లేని ఒక పల్లెటూరి కుర్రాడు, ప్రపంచం ఏంటో చూడాలనుకునే ఒక పట్నం కుర్రాడు.. ఈ ఇద్దరు భిన్న మనస్తత్వాలు ఉన్న పిల్లల మధ్య స్నేహం చిగురించే తీరు, వాళ్ళు పంచుకునే భావోద్వేగాలు ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచుతాయి. అయితే, అసలు సమస్య అంతా సెకండాఫ్‌లోనే మొదలవుతుంది. ఇంటర్వెల్ తర్వాత కథనం నెమ్మదిగా రొటీన్ ట్రాక్‌లోకి వెళ్లిపోతుంది. తర్వాతి సీన్ ఏంటనేది ఆడియన్స్ చాలా సులభంగా ఊహించేలా స్క్రీన్ ప్లే సాగుతుంది.

కథలో ఎలాంటి మలుపులు కానీ, కొత్తదనం కానీ లేకపోవడంతో కొన్ని చోట్ల బోర్ కొట్టే అవకాశం ఉంది. అయినప్పటికీ, మెయిన్ క్యారెక్టర్స్ మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్, వారు ఎదుర్కొనే చిన్నపాటి సంఘర్షణలు ఆ లోపాన్ని కొంతవరకు కవర్ చేసి సినిమాపై ఆసక్తి తగ్గకుండా చూసుకున్నాయి. అదే సమయంలో, దర్శకుడు తీసుకున్న కొన్ని సినిమాటిక్ లిబర్టీస్ ఏమాత్రం కన్విన్సింగ్ గా అనిపించవు. ముఖ్యంగా సినిమా ఫస్ట్ సీన్ నుంచి కొడుకును ఒక మిషన్ లాగా చదివించాలని చూసే కఠినమైన తండ్రి

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్